

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 24 నవంబర్ 2025 | పేజీలు 8




8 లో

చంద్రప్రభ వాహనంపై వెన్న ముద్ద కృష్ణుడి అలంకారంలో


# సిరులతల్లి

ఎర్రగాని పల్లెలో విజయవంతంగా

## కొనసాగిన పి4 ప్రాజెక్ట్

వివరాలు 5లో







మందుబాబులకు అడ్డాగా మారిన బస్టాండ్

# అధ్వాన్నంగా.. చంద్రగిరి బస్టాండ్

పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

చంద్రగిరి అంటే చారిత్రాత్మకత గుర్తుకొస్తుంది. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా చంద్రగిరి మారింది. చంద్రగిరి బస్టాండ్ న గతంలో అప్పటి మంత్రి గల్లా అరుణకుమారి హయాంలో ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి అప్పటి మంత్రి గళ్ళ అనికుమారితోపాటు రెడ్డి వారి చెంగారెడ్డి , మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, టిటిడి మాజీ చైర్మన్ ఆది కేశవ నాయుడు హాజరయ్యారు. బస్టాండ్ ను ఎంతో అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చారు. ఇక్కడినుంచి హైదరాబాదుకు బెంగళూరుకు ఇతర ప్రాంతాలకు బస్ సర్వీసింగ్ నడిచే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే ఆ ప్రజా ప్రతినిధులు పోయారు. ఆ ప్రభుత్వం పోయింది . హామీలు మాత్రం నిలిచిపోయాయి.

2 లో

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి బస్టాండును అభివృద్ధి చేస్తాం.. చంద్రగిరి బస్టాండ్ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే విధంగా అంతరాష్ట్ర సర్వీసులను ప్రారంభిస్తామంటూ.. ప్రారంభోత్సవ సమావేశంలో అప్పటి మంత్రులు గల్లా అరుణ కుమారి, రెడ్డివారి చెంగారెడ్డి, అప్పటి చీఫ్ విప్ , మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ టీటీడీ చైర్మన్ ఆది కేశవుల నాయుడు అన్న మాటలివి. బస్టాండును ప్రారంభించి సంవత్సరాలు భరిస్తున్నప్పటికీ అభివృద్ధి చేయడానికి ఆర్టీసీ అధికారులు మరిచిపోయారు. వర్షానికి ఆర్టీసీ బస్టాండ్లులో పారిశుద్ధం పూర్తిగా లోపించింది. బస్టాండుకు ఒక బస్సు కూడా రాదు. ఒకటి రెండు టౌన్ సర్వీసులు మాత్రమే వస్తాయి. బస్టాండ్ మందుబాబులకు అడ్డాగా మారింది.

శ్రీకాళహస్వీశ్వరుని సన్నిధిలో

# ప్రైవేటు వ్యక్తుల పెత్తనం



ఎమ్మెల్యే గారు వాస్తవాలు పరిశీలించండి



చైర్మన్ పేరుతో ఉద్యోగులకు బెదిరింపులు

పట్టించుకోని పరిపాలన అధికారి

టికెట్లు లేకుండానే అంతరాలయ దర్శనం

రెవిన్యూ రికార్డులు కోసం ఒత్తిడి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఇటీవల కాలంలో ప్రైవేటు పెత్తనం బాగా పెరిగిపోయింది. ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్ పేరుతో కొందరు ఆలయ ఉద్యోగులను బెదిరిస్తున్నారు. తనిఖీల పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారు. అయినా కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డి కానీ. ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయిప్రసాద్ కానీ నోరు మెదపక పోవడం విమర్శలకు తావిస్తోంది. శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలిని నెల రోజులు కిందట నియమించిన సంగతి తెలిసిందే. ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా కొట్టే సాయి ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈయన పేరుతో ముక్కంటి ఆలయంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో కొట్టే సాయి ప్రసాద్ ముఖ్య అనుచరులతో పాటు ఓ విశ్రాంత అధికారి ఉన్నారు. వారికి శ్రీకాళహస్తీశ్వర

మిగతా 2లో..



3 లో

సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకుని

# ప్రతి వ్యక్తి సమాజసేవ చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు

భగవాన్ శ్రీ సత్యసాయి భవాని ఆదర్శంగా తీసుకుని ప్రతి వ్యక్తి సమాజ సేవ చేయాలని పద్మావతి నగరంలో నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ .వెంకటేశ్వర్లు తెలియజేశారు.



# అధ్వాన్నంగా చంద్రగిరి బస్టాండ్

మొదటిపేజీ తరువాయి

**బస్టాండులో లోపించిన పారిశుధ్యం**

గత కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షానికి చంద్రగిరి బస్టాండ్ మురికి కూపంగా తయారయింది. బస్టాండ్లో పారిశుధ్యం లభించింది. బస్టాండ్ లోకి వెళ్లాలంటే ముక్కులు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి వస్తున్నది. బస్టాండును ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదు. పారిశుధ్య పనులు అసలే చేయడం లేదు. ఆర్టీసీ ఉన్నతాధికారులు బస్టాండ్ వైపు కన్నెత్తి తీసుకోవడం లేదు. మరుగు నీళ్లు వర్షానికి నిలిచిపోయాయి. చెత్తాచెదారాలు పేరు పోయాయి

**బస్టాండుకు ఒక్క బస్సు వస్తే ఒట్టు..**

చంద్రగిరి బస్టాండ్ నుంచి అంతరాష్ట్ర సర్వీసులు నడుపుతామని ఆర్టిసి అధికారులు ప్రకటన చేశారు. అంతరాష్ట్ర సర్వీసులు మాట అటించితే. చంద్రగిరి పట్టణ మీదికి వెళ్లి పుంగనూరు, కాణిపాకం, పాకాల, బెంగళూరు, వంటి బస్సు సర్వీసులు బస్టాండు వచ్చి వెళ్లాలని గతంలో ఎన్నోసార్లు స్థానిక ప్రజలు ఆర్టీసీ అధికారులకు విన్నపాలు చేశారు. ప్రజల విన్నపాలను ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదు. కనీసం బస్టాండుకు టౌన్ సర్వీస్ కూడా రావడం లేదు. గతంలో తిరుపతి రేణిగుంట చంద్రగిరి టౌన్ సర్వీసులు 14 సర్వీసులు నడిచేటివి. అయితే ఆ సర్వీసులు రాను రాను మాయం అయ్యాయి. ప్రస్తుతం 2 సర్వీసులే నడుస్తున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.

**మందు బాబులకు**
**అడ్డాగా మారిన చంద్రగిరి బస్టాండ్**

చంద్రగిరి బస్టాండ్ లోనికి బస్సులు రాకపోవడంతో ప్రజలు అక్కడికి వెళ్ళేది మానేశారు. దీంతో బస్టాండు నిర్మానుషంగా ఉంటుంది. అది మందు బాబులకు వరంగా మారింది. బస్టాండులో మందుబాబులు ఎక్కువయ్యారు. ఒంటరిగా బస్టాండుకు మహిళ వెళ్లాలంటే భయంగా మారింది.

**బస్టాండ్ అభివృద్ధిపై**
**పత్యేక శ్రద్ధ పెడుతున్న ఎమ్మెల్యే**

చంద్రగిరి బస్టాండును అభివృద్ధి చేయాలని స్థానిక శాసనసభ్యులు పులివర్తినాన్ని ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో ఇటీవల పాకాల తిరుపతి బస్ సర్వీసులను ప్రారంభించారు. ఆర్టీసీ బస్టాండ్లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి బస్సు సర్వీసులు ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రారంభించిన బస్ సర్వీసులు కూడా బస్టాండ్ లోకి రావడం లేదు. పాకాల బస్సు సర్వీసులు బస్టాండులో ఎక్కువ వస్తే ప్రయాణికులు ఎక్కువ మది బస్టాండ్ కి వస్తారు. బస్సులు చక్కరంగా నడపడం లేదని ఇటీవల ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ అధికారుల తీరులో మార్పు రాలేదు.

**బస్ సర్వీసులు పెంచాలి**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించడంతో మహిళలు అత్యధికంగా ఆర్టిసి బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా చంద్రగిరి నుంచి పాకాల పుంగునూరు వైపు వెళ్లే బస్సులు మహిళలు అత్యధికంగా ప్రయాణిస్తుంటారు. ఎప్పుడు చూసినా ఈ బస్సులో రద్దీగా కనబడు తున్నాయి. స్టాండింగ్ లోనే వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. బస్ సర్వీసులు తక్కువగా ఉండటం వల్ల ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు తెలుపుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి తిరుపతి పుంగనూరు, తిరుపతి మదనపల్లి వయా శ్రీనివాస్ మంగాపురం పల్లి వెలుగు బస్సులను పెంచాలని స్థానికులు అభ్యర్థిస్తున్నారు. ఆర్టిసి అధికారులు ఎంతవరకు స్పందిస్తారో, వేచి చూడాలి మరి.



## 25వ తేదీ పంచమీ తీర్థానికి పటిష్ట ఏర్పాట్లు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన నవంబరు 25వ తేదీ మంగళవారం జరుగనున్న పంచమీ తీర్థానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం టిటిడి పటిష్ట ఏర్పాట్లు చేపట్టింది. పంచమీ తీర్థం నిర్వహణకు అవసరమైన క్యూలైన్లు, బ్యారీకేడ్లు, పద్మపుష్కరిణిలోనికి ప్రవేశ, నిష్క్రమణ గేట్లు, సూచిక బోర్డులు తదితర ఇంజినీరింగ్ పనులు పూర్తయ్యాయి. భక్తుల సౌకర్యార్థం టిటిడి భద్రత, నిఘా విభాగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా టిటిడి భద్రతా సిబ్బంది 600 మంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ 200, ఎన్.సి.సి.విద్యార్థులు 200, శ్రీవారి సేవకులు 900, పోలీస్ సిబ్బంది 1600 మందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల కోసం 150 అన్నప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేశారు. తోళ్ళప్ప గార్డన్స్‌లో 50, ఎస్వీ హైస్కూల్ వద్ద -15, శ్రీ అయప్పస్వామివారి (నవజీవన్ ఆసుపత్రి)ఆలయం వద్ద - 45, పూడి ఏరియాలో - 25., గేట్ - 4లో ఎమర్జెన్సీ - 15 అన్నప్రసాదం కౌంటర్లలో పంపిణీ చేస్తారు. అదేవిధంగా క్యూలైన్లలోని భక్తులకు అవసరమైన త్రాగునీరు, అల్పాహారం, అన్నప్రసాదాలు, మజ్జిగ పంపిణీ చేస్తారు.

**ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం**

శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పంచమీ తీర్థం కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందిస్తారు.పద్మపుష్కరిణిలో మధ్యాహ్నం 12.10 గంటలకు కుంభలగ్నంలో చక్రస్నానం కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. పంచమీ తీర్థం ప్రభావం రోజంతా ఉంటుందని, భక్తులు సంయమనంతో వ్యవహరించి పుణ్యస్నానాలు ఆచరించాలని టిటిడి విజ్ఞప్తి చేస్తుంది.

## విద్యానగర్ లో ఎన్‌సీసీ దినోత్సవం 2025



**కోట,మేజర్ న్యూస్** కోట మండలం విద్యానగర్ లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీలో 78వ యన్ సీసీ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ చివరి ఆదివారం జరుపుకునే యన్ సీసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నావల్ మరియు ఆర్మీ వింగ్స్‌కు చెందిన క్యాడెట్లు ఉదయం మైదానంలో సమావేశమయ్యారు. సంస్థ డైరెక్టర్ డాక్టర్ వి. విజయ్ కుమార్ రెడ్డి, 10(ఎ) నావల్ యూనిట్ యొక్క సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ వి. మల్లికార్జున రెడ్డితో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. రెండు వింగ్స్‌కు చెందిన పైలట్లు వారిని ఎస్కార్ట్ చేశారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు నావల్ వింగ్‌కు చెందిన హరికృష్ణ ఆర్మీ వింగ్‌కు చెందిన క్యాడెట్ మనోహర్ కాంటిజెంట్ కమాండర్లుగా వ్యవహరించారు.డైరెక్టర్ యన్ సి సి జెండాను ఎగురవేసిన అనంతరం పాట గానము జరిగింది. క్యాడెట్లు జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం డైరెక్టర్ సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ వి. మల్లికార్జున రెడ్డి తత్వాలు, క్రమశిక్షణ, నాయకత్వం మరియు సేవా భావం గురించి ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. నావల్ వింగ్‌కు చెందిన క్యాడిట్ లు శృతి,వెంకట్, లహరి. సుప్రియ సేవిత్ రెడ్డి యన్ సీసీ దినోత్సవం ప్రాముఖ్యతపై సమాచార ప్రసంగాలు అందించారు. రైసింగ్ డే సందర్భంగా నావల్ వింగ్ క్యాడెట్లు సైకిల్ ర్యాలీ నిర్వహించగా, అందరు క్యాడెట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆపై పరేడ్ కమాండర్ మనోహర్ డైరెక్టర్ నుండి విసర్జన్ కోసం అనుమతి తీసుకున్నారు. తరువాత డైరెక్టర్ అసిస్టెంట్.పిడి కె. శోభారాణి రిఫ్రెష్మెంట్స్‌లో పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## టిడిపి నేత మనోజ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మాజీ ఏఎంసి అధ్యక్షులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా టెలికం బోర్డు అడ్వైజర్ కమిటీ సభ్యులు, టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వాకాడు మండలం గొల్లపాలెం గ్రామంలోని పాపారెడ్డి నివాసంలో వాకాడు, కోట, చిట్టమూరు, గూడూరు, చిల్లకూరు మండలాలు నుండి పార్టీ నాయకులు, టిడిపి అభిమాన శ్రేణులు, బంధుమిత్రులు జన్మదిన శుభాకాంక్షలు పాపారెడ్డికి తెలిపారు. ఈ జన్మదిన వేడుకలో టిడిపి నాయకుడు చరణ్ రెడ్డి, అజిత్ కుమార్ రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి.నందగోపాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యురాలు ప్రమీల, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సునీత, దయాకర్, బుజ్జి గేంద్ర రావు, రామలింగారెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, దాదాపు గంటన్నర సమయంలో బాణా సంచాలతో మారుమోగాయి.

**జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే**

గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదివారం పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డికి ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారని మనోజ్ కుమార్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా పలువురు టిడిపి నాయకులు, అధికారులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అన్నారు.



## సేవగుణం అలవర్చుకోండి : పులివర్తి సుధారెడ్డి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** టిడిపి నాయకులు కార్యకర్తలు సేవకులను అలవర్చుకోవాలని టిడిపి మహిళ నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి అన్నారు ఆదివారం కమ్మపల్లిలో దివంగత నాయకుడు చంద్రశేఖర్ నాయుడు జ్ఞాపకార్థం నిర్మించిన కమిటీ హాల్ ప్రారంభించి గ్రామానికి అంకితం చేశారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ టిడిపి నాయకులు కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరని కొనియాడారు కుటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం పరుగులు పెట్టిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ చినబాబు నాయకులు నీలకంఠ చౌదరి మాజీ ఎంపీటీసీ సురేష్ పాల్గొన్నారు

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో
# ప్రైవేటు వ్యక్తుల పెత్తనం

మొదటిపేజీ తరువాయి

స్వామి ఆలయంతో ఎలాంటి సంబంధం లేదు. అయినా ఆలయ పరిపాలన భవనంలో తిష్ట వేసి ఉంటారు. ఆలయంలో పోటు, అన్నదానం, ప్రసాదాల విక్రయ కేంద్రం, రాహు-కేతు పూజా మండపాలతో పాటు వివిధ విభాగాలు తనిఖీ చేస్తుంటారు. ఈ తనిఖీల సందర్భంగా నిర్వహణ లోపాలు ఉన్నట్లు చూపుతూ అక్కడ ఉన్న ఉద్యోగులను బెదిరిస్తున్నారు. విధుల నుంచి సస్పెండు చేస్తామని హెచ్చరిస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇక ఆలయ సెక్యూరిటీ సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారు. తమకు కావాల్సిన వారిని అడ్డదారుల్లో దర్శనాలకు తీసుకెళుతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే దౌర్జన్యాలకు దిగుతున్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయిప్రసాద్ పేరుతో ప్రస్తుతం చాలా మంది దళారుల అవతారం ఎత్తారు. వీరిని ప్రశ్నించడానికి ఎవరికీ ధైర్యం చాలడం లేదు. దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని ప్రగల్బాలు పలికిన ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్... అందుకు విరుద్ధంగా దళారులను ప్రోత్సహిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

**టికెట్లు లేకుండానే అంతరాలయ దర్శనం..** శ్రీకాళహస్తీశ్వర స్వామి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని అంతరాలయ దర్శనం చేసుకోవడానికి 500 రూపాయలు టికెట్టు ఖరారు చేశారు. అయితే మండలి అధ్యక్షులు పేరుతో కొందరు టికెట్టు లేకుండానే అంతరాలయ దర్శనానికి వెళుతున్నారు. ఆలయ ఉద్యోగులు ఎవరైనా అడ్డుకుంటే వారిని బెదిరిస్తున్నారు. నిత్యం వీరు ఇలా దౌర్జన్యంగా అంతరాలయ దర్శనానికి వెళుతుండటంతో ఆలయ ఉద్యోగులునిర్భీతిగా విధులు నిర్వర్తించలేని పరిస్థితి ఏర్పడింది. టికెట్టు లేకుండా పెద్ద సంఖ్యలో దర్శనాలకు అడ్డదారుల్లో వెళుతున్న కారణంగా... ఆలయ ఆదాయానికి భారీగా గండి పడుతోంది.

**డబ్బులు లేకుండానే ప్రసాదాలు..** శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రసాదాలు కావాలంటే తప్పకుండా డబ్బు చెల్లించాల్సిందే. అయితే మండలి అధ్యక్షులు కొట్టే సాయిప్రసాద్ అనుచరులు మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ప్రసాదాలు కౌంటరు వద్ద డబ్బు చెల్లించకుండానే... వివిధ రకాలు ప్రసాదాలు తీసుకెళుతున్నారు. ఇలా చేయడం వలన ప్రసాదాల కౌంటరులో విధులు నిర్వర్తించే ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు.

**రెవిన్యూ రికార్డులు కోసం ఒత్తిడి..** శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ భూములకు సంబంధించిన రికార్డులు కోసం కొట్టే సాయిప్రసాద్ వద్ద ఉన్న విశ్రాంత అధికారి ఒకరు ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఈయనకు ఆలయంలో రెవిన్యూ విభాగంలో పని చేసిన అనుభవం ఉంది. ఈ నేపథ్యంలో ఈయన విలువైన భూములు వివరాలు సేకరిస్తుండటం అనుమానాలక తావిస్తోంది. రికార్డులు చూపకపోతే వారిని బెదిరిస్తున్నట్లు కూడా విమర్శలు వస్తున్నాయి.

**కార్యనిర్వహణాధికారి మౌనం..** శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో ప్రైవేటు వ్యక్తులు అనధికాకరికంగా పెత్తనం చేస్తూ. ఆలయ ఆదాయానికి గండి కొడుతున్నప్పటికీ కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డి మౌనం వహిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. ఈ కారణంగా ఆలయ ఉద్యోగులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించలేని పరిస్థితి ఏర్పడింది. ఉన్నతాధికారులైనా స్పందించి ముక్కంటి ఆలయంలో జరుగుతున్న ప్రైవేటు పెత్తనానికి చరమగీతం పాడాల్సి ఉంది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్, ఎండోమెంట్ అధికారులు వాస్తవాలు పరిశీలించి దేవస్థానం పరిపాలనను సరిదిద్దాలని శివయ్య భక్తులు కోరుతున్నారు.

# భగవాన్ శ్రీ సత్య సాయిబాబాను ఆదర్శంగా తీసుకుని ప్రతి వ్యక్తి సమాజ సేవ చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి భవాని ఆదర్శంగా తీసుకుని ప్రతి వ్యక్తి సమాజ సేవ చేయాలని పద్మావతి నగరంలో నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ .వెంకటేశ్వర్లు తెలియజేశారు.ఆదివారం తిరుపతిలోని పద్మావతి నగర్ లో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం మరియు సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించబడ్డాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం నలుమూలలతో పాటు ప్రపంచవ్యాప్తం నుంచి భక్తులు భారీ ఎత్తున విచ్చేసి బాబా ఆశీస్సులు పొందుతున్నారన్నారు. ఈ సందర్భంగా నేను కూడా ఈ మహోత్సవాల్లో పాల్గొనే అవకాశం దక్కడం ఎంతో గౌరవంగా, ఆనందంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి, పుట్టపర్తి కేంద్రంగా విస్తృత ఏర్పాట్లు చేసింది. రాష్ట్రపతి , ఉపరాష్ట్రపతి ప్రధానమంత్రి , రాష్ట్ర ముఖ్య మంత్రి తదితర ప్రముఖులు గత కొన్ని రోజులగా పుట్టపర్తిని సందర్శించారన్నారు. సత్య సాయి సేవ ట్రస్ట్ చేపట్టిన సేవా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా విశేషంగా నిలిచాయని, ముఖ్యంగా అనంతపురం జిల్లా కరవు పరిస్థితుల్లో ఉన్న గ్రామాలకు భారీ స్థాయిలో శుద్ధి చేసిన త్రాగునీటి సరఫరా చేయడం, పలు ఆధునిక ఆస్పత్రుల నిర్మాణం, ఆరోగ్య సేవలు, విద్యా సేవలుఅన్నీ ట్రస్ట్ సేవా భావానికి నిలువెత్తు నిదర్శనాలు. ఐఏఎస్ శిక్షణ సమయంలోనే నేను పుట్టపర్తిలోని సేవా కార్యక్రమాలను దగ్గరగా చూసే అవకాశం లభించిందని, మా కుటుంబ సభ్యులు కూడా అక్కడి వైద్య, సేవా సౌకర్యాలు అనేకసార్లు పొందారన్నారు. “సేవే లక్ష్యం సేవే మార్గం” అన్న



బాబా సందేశాన్ని ప్రతి సేవా కార్యకర్త ప్రజలందరికీ చేరేలా పనిచేస్తుండటం అభినంద నీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా, నియోజకవర్గం, మండలాలు, మున్సిపాలిటీలలో కూడా సేవా కార్యక్రమాలు సత్య సాయి సేవ సమితి మరియు ప్రభుత్వ శాఖల సమన్వయంతో విస్తృతంగా నిర్వహించబడుతున్నాయని, పలువురు ప్రజా ప్రతినిధులు కూడా కార్యక్రమాల్లో పాల్గొని బాబా ఆశీస్సులు పొందుతున్నారు. ఇలాంటి మహోన్నత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సత్య సాయి సేవ సమితికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి కన్వీనర్ వి. చక్రవర్తి, జాయింట్ కన్వీనర్ బి. మురళి, సభ్యులు కే. రెడ్డి ప్రసాద్, శ్రీమతి వి. అనురాధ మరియు సత్యసాయి భక్తులు, సేవకులు పాల్గొన్నారు. సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# బంగారు గొడుగు ఉత్సవము..

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్**



తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం అనాదిగా వస్తున్న ఆచార సాంప్రదాయం మేరకు బంగారు గొడుగును ధర్మ కర్త..పంతులు రామనాథన్ పూజలు నిర్వహించి మేళతాళాలతో పురవీధుల గుండా ప్రదక్షిణం చేసి రథముపై ప్రతిష్టించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో దేవరాజులు,ఆలయ ఇన్స్పెక్టర్ ప్రసాద్,కుమార్,రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, కుప్ప స్వామి,మురుగ,తంగవేలు కన్నయ్య,వెంకటేష్ బాబు,నాగరాజు, లక్ష్మీపతి,ఎల్.నారాయణ,శ్రీరాములు పాల్గొన్నారు

# ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ను కలిసిన పిఎసిఎస్ డైరెక్టర్ గోపాలకృష్ణ

**నాయుడుపేట, మేజర్ న్యూస్**



రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ను చిల్లకూరు పిఎసిఎస్ డైరెక్టర్ పెళ్లకూరు గోపాలకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం విజయవాడ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఓ నిశ్చితార్ధ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్రను గోపాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గోపాలకృష్ణను ఆత్మీయంగా పలకరించి మాట్లాడారు.

# జనవరి 6వ తేదీన పదివేల మంది మహిళలచే దశ సహస్ర సుహాసిని పూజ

**రామచంద్రపురం, మేజర్న్యూస్** రామచంద్రపురం మండలంలోని రాయలచెరువు కట్ట సమీపంలో గల శ్రీ శక్తి పీఠం ఆలయ ప్రాంగణంలో శ్రీ శక్తి పీఠాధిస్వరి మాతాజీ రమ్యానంద భారతి స్వామిని 40వ జన్మదిన సందర్భంగా వచ్చే ఏడాది జనవరి 6వ తేదీన తిరుపతి పుణ్యక్షేత్రంలో పదివేల మంది మహిళలకు సుహాసిని పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు శ్రీ శక్తి పీఠం కార్యదర్శి శ్రీకాంత్ ఆదివారం మీడియా సమావేశంలో ఆయన తెలిపారు. ఆదివారం శ్రీ శక్తి పీఠంలో మాతాజీ రమ్యానంద భారతి స్వామిని రాయలచెరువు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు మేకల తిరుమలరెడ్డి, మాధవిలతో పాటు పలువురు మహిళలతో కలసి ఆహ్వాన పత్రికను ఘనంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహక్కులు కార్యదర్శులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రతిఒక్కరూ సేవాభావం అలవరచుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా

**నాయుడుపేట, మేజర్ న్యూస్** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా సేవలు విశ్వవ్యాప్తం. వారి సందేశాలు కోట్లాదిమంది భక్తుల హృదయాల్లో సంక్షిప్తం” అని మున్సిపల్ కమిషనర్. షేక్. ఫజులుల్లాసత్యసాయిబాబా సేవలను కొనియాడారు. ఆదివారం ఉదయం నాయుడుపేట పట్ట ణంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో బాబా భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లా భగవాన్ సత్యసాయిబాబా జయంతిని రాష్ట్రపండుగగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించి, రాష్ట్రమంతా పండుగవాతావరణంలో వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాబాను స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరూ సమాజానికి తమ వంతు సేవ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లా,తహశీల్దార్ మాగర్ల రాజేంద్ర, ఎంపీడీఓ సురేష్ బాబు, మున్సిపల్ మేనేజర్ ఉరుకుందమ్మ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నివాస ప్రాంతాల్లో అక్రమ క్వారీల అనుమతులు రద్దు చేయండి- సిపిఎం

**కే వి బి పురం, మేజర్ న్యూస్:** కెవిబిపురం మండలం ఎగువపూడి నివాస ప్రాంతాలకు దగ్గరగా అక్రమంగా క్వారీలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ ప్రకటనలో డిమాండ్ చేశారు.ఆదివారం నాడు క్వారీ యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా నివాస ప్రాంతాలకు అతి దగ్గరగా యంత్రాలను దించ డంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు దిగడంతో యంత్రాలు వెనక్కి వెళ్లారని జనార్ధన్ తెలిపారు. యాజమాన్యం గ్రామస్తుల అభిప్రాయాలకు భిన్నంగా క్వారీ నడపాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు.తక్షణమే అక్రమంగా మంజూరు చేసిన క్వారీ అనుమతులను అధికారులు రద్దు చేయాలని జనార్ధన్ డిమాండ్ చేశారు .లేనట్లయితే క్వారీ యాజమాన్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు.



# చెందోడులో రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన దువ్వూరు

**కోట, మేజర్న్యూస్** గ్రామీణ ప్రాంతాల్లో యువత రక్తదానంపై ఉన్న అపోహలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వైఎస్ఆర్ సీపీ నాయకులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఆదివారం కోట మండలం చెందోడు గ్రామంలో ముప్పవరపు వెంకటేశ్వరరావు, ముప్పవరపు ఆదిలక్ష్మి ల జ్ఞాపకార్థం యం వి రావు ఫౌండేషన్ రక్తదాన శిబిరాన్ని దువ్వూరు శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పలు రక్తదాన కేంద్రాల వారు గ్రామీణ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న నేటికీ యువతలో మార్పు రావడంలేదని స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆరోగ్యవంతులు కావడమే కాక మరొకరికి ప్రాణదాతగా నిలవాలని తాను 53 సార్లు రక్తదానం చేశానని తెలిపారు. అనంతరం గూడూరు పట్టణానికి చెందిన మేడి పల్స్ రక్తనిధి కేంద్రం ద్వారా పలు ప్రాంతాల నుంచి వచ్చిన రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. రక్తదాతలకు ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు మేడి పల్స్ రక్త నిధి కేంద్రం నిర్వాహకులు పండ్లు శీతల పానీయం సర్టిఫికెట్ తో పాటు ఒక ఫ్లాస్కోను కూడా అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో హాజరై రక్తదానం చేసిన రక్త దాతలకు లీలామోహన్ కృష్ణ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీ రావు ఫౌండేషన్ నిర్వాహకులు ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, ఎం విజయలక్ష్మి,ఎం ధరణి., చంద్రగిరి గోపి, బాలు మెడిపల్స్ టెక్నీషియన్లు రక్తదాతలు పలువురు పాల్గొన్నారు.



# సిపిఎస్ రద్దు కోసం 6 నుండి చైతన్యయాత్ర..

## ఏపీసిపిఎస్ఇఎ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చీర్ల కిరణ్

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం (సిపిఎస్) రద్దు చేయాలని కోరుతూ డిసెంబర్ 6 నుంచి 10వ తేదీ వరకు కోనసీమ జిల్లా నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు మూడవ విడత చైతన్య యాత్ర నిర్వహించనున్నామని ఆంధ్ర ప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్(ఏపీ సిపిఎస్ఇఎ)అసోసియేట్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను అసోసియేషన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ..పెన్షన్ అనేది ఉద్యోగులకు భిక్ష కాదని,అది ఉద్యోగుల హక్కు అని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సరం పూర్తి కావస్తున్నా.. ఇప్పటివరకు దాని ఊసే ఎత్తకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చి మూడున్నర లక్షల మంది సిపిఎస్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వంకీపురం పవన్,ప్రధాన కార్యదర్శి వల్లేటి మురళీమోహన్ రెడ్డి,కోశాధికారి బి.చలపతి,రాష్ట్ర కౌన్సిలర్లు నక్క రామచంద్ర,శ్రీహరి చౌదరి,సభ్యులు పవన్ కళ్యాణ్,మహమ్మద్ భాష ఈశ్వర్ నాయక్,పాలకూరి నరేష్, గుణ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నరకం చూపిస్తున్న శ్రీచైతన్య స్కూల్స్

**- సెలవు దినాలలోనూ యదేచ్ఛగా తరగతులు నిర్వహణ**
**-అడ్డుకున్న విద్యార్థి సంఘాలను సైతం బెదిరిస్తున్న వైనం**
**- డీఈఓ అనుమతి ఉందంటున్న చైతన్య పాఠశాలల యాజమాన్యం**
**- తక్షణం పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నిబంధనలకు విరుద్ధంగా నగరంలోని చైతన్య స్కూల్స్ సెలవు దినాలలోను తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నాయని విద్యార్థి సంఘాలు పలు మార్లు డీఈఓకు ఫిర్యాదు చేశారు. కానీ ఆ పాఠశాలలపై జిల్లా, మండల స్థాయి విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకునేందుకు ముందుకు రాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం సైతం గోవిందరాజు స్వామి ఆలయం సమీపంలో శ్రీచైతన్య స్కూల్ యధా స్వేచ్ఛగా విద్యార్థులను పీడిస్తూ తరగతులు నిర్వహించారు. ఇది తెలుసుకున్న ఎన్ఎస్ఈయూఐ జిల్లా కార్యదర్శి శివ బాలజీ, ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం రాయలసీమ అధ్యక్షులు విజయ్ ఉత్తరాది సెలవు దినాలలో స్కూలు నిరసించడం ఏమిటని నిర్వాహకులను ప్రశ్నించారు. నీవు అనుమతి తీసుకుని నిర్వహిస్తున్నట్లు వారితో వాదోపవాదనకు యాజమాన్యం, సిబ్బంది డాడికి దిగారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులను శ్రీ చైతన్య స్కూల్ సిబ్బంది తరగతి గదులకు వెళ్ళనీయకుండా అడ్డుకున్నారు. వారు మాట్లాడుతూ తక్షణం డీఈఓ సంబంధిత స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పలు మార్లు ఫిర్యాదులు చేసినా, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో డీఈఓ వ్యవహార శైలిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. డీఈఓ పాత్రపై తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరపాలని, పిల్లల హక్కులను కాపాడే చర్యలు వెంటనే చేపట్టాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. డీఈఓ స్పందించకుంటే విద్యార్థి సంఘాల నాయకులతో కలసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.



### నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు : డీఈఓ



ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధలకు విరుద్ధంగా తరగతులను నిర్వహించడం సహించం. అలాంటి విద్యాసంస్థలపై చర్యలు తప్పవు. గతంలో ఇలాంటి పరిణామాలపై విద్యార్థి సంఘాలు పలు పాఠశాలలపై ఫిర్యాదు చేశాయి. ఆ మేరకు ఆయా కళాశాలలను హెచ్చరించి సంజాయిషి కోరాం. భవిష్యత్తులో ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలకు లోబడి తరగతులను నిర్వహించాలి. లేని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెల్లి ఆయన ఆదేశాలతో చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**మాకు డీఈఓ అనుమతి ఉందంటున్న యాజమాన్యం:** సెలవులలో సైతం తరగతులు నిర్వహించేందుకు తమకు డీఈఓ అనుమతి ఇచ్చారని చైతన్య స్కూల్ యాజమాన్యాలు విద్యార్థి సంఘాల నాయకులను అడ్డుకున్నారు. డీఈఓకు అనుమతి ప్రకారమే తరగతులు నిర్వహిస్తున్నామంటూ యాజమాన్యం బహిరంగంగా ప్రకటించడం దారుణమని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు సైతం చైతన్య విద్యాసంస్థల వ్యవహార శైలిపై ఆవేదన వ్యక్తం చేస్తున్నా జిల్లా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహిరించడం సమంజసమా అని వారు పశ్నిస్తున్నారు.



# విశ్రాంత ఆచార్యుల గుప్పిట్లో ఎస్వీయూ

**-పదవీ విరమణ చేసి సంవత్సరాలు గడుస్తున్న వర్సిటీని వీడని వైనం**
**-గదులకోసమే పీహెచ్ఎల ప్రధానంలోనూ అలస్యం**
**-వంత పాడుతున్న వర్సిటీ అధికారులు..**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** ఎస్వీయూలో వివిధ విభాగాల్లో నేటికీ విశ్రాంత ఆచార్యులు హవా నడుస్తూనే ఉంది. అనేకమంది ఆచార్యులు పదవీ విరమణ పొంది సంవత్సరాలు గడుస్తున్నా, నేటికీ పరిశోధన పేరుతో గదులు ఆక్రమించుకొని రాజకీయాలు చేస్తున్నారు. అందులో భాగంగా గతంలో ఉన్నత పదవుల్లో పనిచేసిన విశ్రాంత ఆచార్యులు పెత్తనం మరీ ఎక్కువైంది. అకాడమీక్ కన్సల్టెంట్ గా ఎవరిని ఉంచాలో తీసేయాలో ఉన్నత అధికారులతో ఎప్పటికప్పుడు సంభాషణలు జరుపుతున్నారు. ఒకవైపు పరిశోధక విద్యార్థులు గదులు లేక అల్లాడిపోతుంటే, విశ్రాంత ఆచార్యులు మాత్రం జల్సాగా గదులను ఆధీనంలో ఉంచుకొని క్యాంటీన్ల చుట్టూ తిరుగుతున్నారు. ఇది తెలిసిన ప్రస్తుత వర్సిటీ ఉన్నత అధికారులు కూడా అమాయకంగా ప్రవర్తిస్తూ విశ్రాంత అధికారులకు వంతపాడుతూ కాలక్షేపం చేసుతన్నారు.

**అధికార పార్టీ అచార్యులకు పెద్ద పీఠ..**
ఎస్వీయూలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వింత పరిస్థితులు నెలకొన్నాయి. అధికార పార్టీకి చెందిన వారితో పాటు తమ సామాజిక వర్గ అచార్యులకు పెద్ద పీఠ వేస్తున్నారు. ఇందులో భాగంగా గత రెండు ఏళ్లుగా అధికార పార్టీకి చెందిన సామాజిక వర్గానికి చెందిన అధ్యాపకులలు పదవీ విరమణ చెందిన సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు వారి ఛాంబర్లను కాలీ చేయమనే ధైర్యం ప్రస్తుత వర్సిటీ అధికారులకు లేకపోవడం దారుణమని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం చేస్తున్నారు.

**పీహెచ్ డీ ప్రధానంలోనూ ఆలస్యం..**
వర్సిటీలో అధికార పార్టీ అనుచరులుగా ముద్రపడ్డ కొందరు అధ్యాపకుల వ్యవహార శైలి దారుణంగా తయారైంది. వర్సిటీని శాసించే స్తాయికి ఎదిగిపోయారు. తమ పర్యవేక్షణలో పీహెచ్డీ చేస్తున పరిశోధకులకు డాక్టరేట్ త్వరగా ప్రధానం చేస్తే తమ ఛాంబర్ లు ఖాళీ చేయాల్సి వస్తుందని, తమకు వర్సిటీకి సంబంధాలను చెరిగిపోతయాని పరిశోధక విద్యార్థులతో సైతం ఆటలాడుకుంటున్నారని విమర్శలు విద్యార్థి సంఘాలు లేవనెత్తుతున్నాయి.



# కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో మార్పులు : ఎమ్మెల్యే పులివర్తి నాని

**- విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు..**
**- ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో దాతలు ముందుకు రావాలి**
**- దాత భాను ప్రకాష్ను సన్మానించిన ఎమ్మెల్యే**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దొర్నగంబాల పంచాయతీ పరిధిలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు సైకిల్లు వితరణకు ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థి భాను ప్రకాష్కు ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు తెలిపారు. దొర్నకం బాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లడంతో పాటు సొంత ఊరులో.. చదివిన పాఠశాలకు మెరుగైన వసతులతో అభివృద్ధి చేయాలని సంకల్పం పెట్టుకున్న భాను ప్రకాష్ ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలిపారు. దాత మాట్లాడుతూ ఎమ్మెల్యే నాని పాలనలో ఎనలేని అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు తమ వంతు సహాయం అందించాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా కంప్యూటర్లు, సీసీ కెమేరాలు, బీరువాలు, వాటర్ ఫిల్టర్, 2 క్లాస్ రూములు కట్టించడంతో పాటు విద్యార్థులకు 20 సైకిల్ ఇవ్వడం జరిగిందన్నారు. సేవాదృక్పథంతో ముందుకు వచ్చిన భానుప్రకాష్ కి పాఠశాల ఉపాధ్యాయుల బృందం గ్రామస్తులు కూడా కృత్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే నాని దాతను సన్మానించిన అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్య వ్యవస్థలో మెరుగైన మార్పులు చేపట్టామన్నారు. దూర చూపుతో మంత్రి నారా లోకేష్ అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. దూర ప్రాంతాల విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి నారా లోకేష్ స్వయంగా చూశారని,. విద్యార్థులు పడుతున్న కష్టాలు చూసి తక్షణమే ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహించి దూర ప్రాంతాల విద్యార్థులకు ఆటోకు రూ.600లు మంజూరు చేయించారని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల పైచిలుక ఉద్యోగాలు భర్తీ చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం దాత అందించిన సైకిళ్లను విద్యార్థులకు ఎమ్మెల్యే, దాత పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పాఠశాల సిబ్బంది, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుడా కార్యాలయంలో ఘనంగా సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు

**తిరుపతి, బ్యూరో, మేజర్న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా సేవలు విశ్వవ్యాప్తం... వారి సందేశాలు కోట్లాదిమంది భక్తుల హృదయాల్లో సంక్షిప్తం అని తుడా సెక్రెటరీ డా. ఎన్ .వి.శ్రీకాంత్ బాబు సత్య సాయిబాబా సేవలను కొనియాడారు. ఆదివారం ఉదయం తుడా కార్యాలయంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడు కలను జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా నిర్వహించారు. తొలుత సత్య సాయిబాబా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. పూజాకార్యక్రమాలతో బాబా సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డా. ఎన్ .వి .శ్రీకాంత్





బాబు భగవాన్ సత్యసాయిబాబా జయంతిని రాష్ట్రపండుగగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించి, రాష్ట్రమంతా పండుగవాతావరణంలో వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సత్యసాయిబాబా తన సేవలతో మారుమూల గ్రామమైన పుట్టపర్తికి ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని, రాయలసీమ ప్రజల దాహర్తి తీర్చిన మానవతామూర్తిగా సత్యసాయి బాబా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పేదలకు ఉచిత విద్య, అత్యాధునిక వైద్యరంగాల్లో బాబా సేవలు విశ్వవ్యాప్తంగా ప్రసిద్ది చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ శైలజ , సి పి ఓ దేవి కుమారి కార్యాలయం సిబ్బంది సత్యసాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిటీ లోని స్మైలి ఏకో ఇండస్ట్రీస్ వారి ప్రొడక్ట్స్‌ని లాంచ్ చేసిన నారా భువనేశ్వరి

వరదయ్యపాలెం మేజర్‌న్యూస్: నారా భువనేశ్వరి కుప్పం పర్యటనలో భాగంగా శ్రీ సిటీ లోని స్మైలీ ఏకో ఇండస్ట్రీస్ వారి ప్రొడక్ట్స్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేతుల మీదుగా సంస్థ ఎండి పరుచూరి మల్లికార్జున్ లాంచ్ చేపించారు. తాను దైవంగా భావించే ఎన్టీఆర్ ట్రస్ట్ కి మహిళలకు నెలసరిలో అవసరమయ్యే 10 వేల నాప్కిన్స్ ని డొనేట్ చేయడం జరిగింది. తాను అభిమానించే నాయకుడి సతీమణి చేతులమీదుగా ఈ ప్రొడక్ట్స్ లాంచ్ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అదేవిధంగా శ్రీ సిటీలోని తమ సంస్థ అయిన స్మైలీ ఏకో ఇండస్ట్రీస్ ని సందర్శిస్తానని నారా భువనేశ్వరి తెలియజేసినట్లు సంస్థ ఎండి పరుచూరి మల్లికార్జున్ తెలిపారు.










# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**– జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్: మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నేడు తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## బాబా శతజయంతి వేడుకలు



యద్రావారి పాలెం, మేజర్ న్యూస్: పుట్టపర్తి సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను తహసీల్దార్ పరమేశ్వర స్వామి ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు మండల తహసీల్దార్ కార్యాలయంలో పుట్టపర్తి సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను నిర్వహించామన్నారు. బాబా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వాసుదేవ కుమార్, వీఆర్వో మస్తాన్, రెవిన్యూ అధికారులు, మండల కూటమి నాయకులు రాయపాటి బాలు, ఉదయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సత్య సాయిబాబా స్ఫూర్తితో ప్రతిఒక్కరూ సేవాభావం అలవరచుకోవాలి : కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ : భగవాన్ శ్రీ సత్య సాయిబాబా సేవలు విశ్వవ్యాప్తం వారి సందేశాలు కోట్లాదిమంది భక్తుల హృదయాల్లో సంక్షిప్తం"లి అని కలెక్టర్ సుమిత్ కుమార్ సత్యసాయి బాబా సేవలను కొనియాడారు. ఆదివారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద ప్రాంగణంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో బాబా భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సత్యసాయిబాబా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్‌సత్యసాయిబాబా జయంతిని రాష్ట్రపండుగగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించి, రాష్ట్రమంతా పండుగవాతావరణంలో వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సత్యసాయిబాబా తన సేవలతో మారుమూల గ్రామమైన పుట్టపర్తికి ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని, రాయలసీమ ప్రజల దాహర్తి తీర్చిన మానవతామూర్తిగా సత్యసాయిబాబా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పేదలకు ఉచిత విద్య, అత్యాధునిక వైద్యరంగాల్లో బాబా సేవలు విశ్వవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయన్నారు. భగవాన్ సత్యసాయి బాబా ప్రేమ, శాంతి, మానవత, సేవ వంటి విలువలను ఆచరణలో చూపిన మహాత్ముడిగా ప్రపంచవ్యాప్తంగా గౌరవింపబడుతున్నారన్నారు. స్వామి స్థాపించిన శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా నేటికీ విద్య, వైద్యం, తాగునీరు, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందుతున్నాయని చెప్పారు. తన సేవ,బోధనలతో దైవ సమానులుగా భక్తుల హృదయాల్లో సత్యసాయిబాబా పదిలంగా నిలిచిపోయారన్నారు. బాబాను స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరూ సమాజానికి తమ వంతు సేవ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా జయంతి ప్రతి సంవత్సరం నవంబర్ 23న జరుపుకుంటామని తెలిపారు. ఆయన 1926వ సంవత్సరం నవంబరు 23న ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తి గొల్లపల్లి అనే గ్రామంలో జన్మించారు. ఆయన 100వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని, దీనికి ప్రధానమంత్రి, రాష్ట్రపతి వంటి ప్రముఖులు హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుడా చైర్మన్ కఠారి హేమలత, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆయన భక్తులు, అన్ని మండల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రగాని పల్లెలో విజయవంతంగా కొనసాగిన పి ఫోర్ ప్రాజెక్ట్

**- సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పి ఫోర్ ప్రాజెక్టుకు అపూర్వ ఆదరణ**



పుంగనూరు మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి ఫోర్ కు అత్యంత ఆదరణ లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న పి ఫోర్ ప్రభుత్వ, ప్రైవేటు ప్రజా భాగస్వామ్యం ప్రాజెక్టును చౌడేపల్లి కి చెందిన లక్షణ్ రాజు, సుదర్శన్ రాజు, ప్రదీప్ రాజులు ముందడుగు లు వేశారు.ఇందులో భాగంగా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం లోని ఎర్రగాని పల్లె లోని (ఎస్టీ)యానాదులు గత పది సంవత్సరాల కాలం పాటు ఉండటానికి ఇల్లు లేక సొంత గృహాలు లేక అడవిలో ఎండ వానలకు చెట్ల క్రింద నివాసం లో కొట్టుమిట్టాడుతు లక్షణ్ రాజు ను ఆశ్రయించారు. గత ప్రభుత్వం లో అనేకమంది ని కలిసిన ఎవరు ఎలాంటి సాయం అందించలేదని తెలిపారు.వారికి సాయం అందించేందుకు తొలుతగా పూరి గుడిసెలు ఏర్పాటు చేసి అనంతరం హౌసింగ్ స్కీమ్ కింద పనులను నిలిచి పోయిన గృహాలను సీఎం చంద్రబాబు నాయుడు ఆదర్శాలను నిజం చేసేందుకు పి ఫోర్ ప్రాజెక్టు కింద ఇంటి నిర్మాణ పనులను చేపట్టి మూడు కుటుంబాలకు నూతన గృహాలు ఏర్పాటు తో పాటు విద్యుత్,నీటి తో పాటు మౌలిక సౌకర్యాలు కల్పించి ఆదివారం వారితో కలసి నూతన గృహప్రవేశాలు గావించి వారికి కావలసిన నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా లక్షణ్ రాజు(పతి)రాజు మాట్లాడుతూ పేదల అభివృద్దే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు చేపట్టిన ఈ పిఫోర్ ప్రాజెక్టు కి చౌడేపల్లి మండలం నందు నన్ను ఎంపిక చేయడం చాలా సంతోదాయకమని,నేడు ఉండటానికి ఇల్లు లేని నిరుపేదలకు మేము ఇండ్లు నిర్మించి నివాసం కల్పించడం తో పాటు వారికి మౌలిక వసతులు కల్పించడం జరిగినదని ఉన్నదానిలో కొంత అయినా పేద వారికి సహాయం చేయడం మాకు ఆనందంగా ఉందన్నారు. వీరితో పాటుగా ఎనిమిది కుటుంబాలు ఇళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నామని మా దృష్టికి వచ్చింది ఈసందర్భంగా వారికి కూడా పి ఫోర్ ప్రాజెక్టు అధికారులతో కలసి త్వరలోనే వారికి కూడా గృహాలు నిర్మిస్తామని అన్నారు.కార్యక్రమం లో పి ఫోర్ ప్రాజెక్టు అధికారులు కాన్సెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ యాంగ్ ప్రొఫెషనల్ పి. బి. మోహన్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



# నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24వతేదీన ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గం॥ల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 89777 16661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# భారత్ మాల రహదారి నిర్మాణంతో విద్యుత్ అంతరాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** భారత్ మాల ప్రాజెక్టు లో విద్యుత్ టవర్ల నిర్మాణంలో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఇఇ బాలకేశవులు కోరారు. నాయుడుపేట, కృష్ణపట్నం పోర్ట్ ఎక్స్ప్రెస్ హైవే కి సంబంధించి 132కెవి చెందోడు సబ్‌స్టేషన్‌కి వచ్చే 132కెవి లైన్ లో రెండు టవర్ల నిర్మాణం జరుగుతుందన్నారు. దీని వలన లోడును 132కెవి గొట్టిప్రోలు మరియు గూడూరుకి మళ్ళించడం జరుగుతుందన్నారు. పనిని యుద్ధ ప్రాతిపదికన చేయడం జరుగుతుందని లోడు మళ్ళించడం, పని పూర్తి చేయడం, మళ్ళీ తిరిగి సాధారణ స్థితి తీసుకు వచ్చే క్రమంలో అంతరాయాలు, కొన్ని ఫీడర్ల క్రింద లో ఓల్టేజ్ సమస్యలు ఉంటాయని తెలిపారు. కోట, విద్యానగర్, సిద్ధవరం, కొత్తపాలెం, చిల్లకూరు మండలంలో చింతవరం, వరగలి, తమ్మినపట్నం ప్రాంతాలలో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వినియోగ దారులు 24గంటల పాటు సహకరించ వలసినదిగా కోరారు. ట్రాన్స్ కో టవర్స్ నిర్మాణాన్ని, డిస్కం డిఇఇలు పి చిన్నయ్య, ఎల్ ప్రసాద్ లు, ఇఇ నరేంద్ర రెడ్డి, సరఫరాను పర్యవేక్షిస్తారన్నారు.

# ఎమ్మెల్యే పెద్దిరెడ్డిని కలిసిన సంయుక్త కార్యదర్శి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతి లోని వారి నివాసంలో వైస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఇటీవల నియమింపబడిన వి.సుహేబ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం, శాలువాను అందించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డెప్ప , పలమనేరు మాజీ ఎంపీపీ ఆర్.రాజేంద్రన్, రాయలపేట పంచాయతీ వైసిపి పార్టీ కన్వీనర్ మంజునాథ్ రెడ్డి ,వార్డు సభ్యులు హేమచంద్ర,రవికుమార్ రెడ్డి, అహ్మద్ బాష,ఇమామ్వలి,విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి,నాయకులు రాజన్న, హనీఫ్ ,బాబ్జీ,శంకర తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో వంద రోజుల ప్రణాళిక : డీఈఓ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు త్వరలో వందరోజుల ప్రణాళిక నిర్వహించనున్నట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం త్వరలో ప్రత్యేక ప్రణాళికతో వంద శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం త్వరలో కార్యాచరణ ప్రారంభిస్తామని తెలియజేశారు. పది పరీక్షల ఫలితాలల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఆదివారంతో పాటు సెలవు దినాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# సత్యసాయి బాబా 100వ జయంతి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండల తహశీల్దార్ కార్యాలయంలో పి. రాజశేఖర్ ఆధ్వర్యంలో సత్య సాయి బాబ జయంతి వేడుకలు జరిగాయి. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు మానవ విలువలను బోధించారు. ముందుగా సత్య సాయిబాబ పఠంకు పూల మాల వేసి నమస్కారం చేసుకొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తొట్టంబేడులో రైతన్నా మీ కోసం కార్యక్రమం

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మండలంలో సచివాలయాలలో సోమవారం నుండి 29 వరకు రైతన్నా మీ కోసం. కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టనుంది అని తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావెళ్ల మునిరాజనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రారాజు చేసేందుకు రాబోయే ఐదేళ్లలో కూటమి ప్రభుత్వం రైతులకు ఏం చెయ్యబోతుందో రైతులకు వివరించనున్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలు శాఖలు అధికారులు పాల్గొని ప్రతి గ్రామంలో రోజు 30 ఇళ్లకు వెళ్లి, 90 రైతు కుటుంబాలను కలిసి ముఖ్యమంత్రి రాసిన లేఖను రైతులకు అందజేస్తారు. కావున ఈ కార్యక్రమంలో మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు తప్పకుండా పాల్గొని ఈ కార్యక్రమంను జయప్రదం చేయాలని అని తెలిపారు.



# అన్నమయ్య డాన్స్ అకాడమీకి డివైన్ బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జాతీయ సంస్కృత వర్సిటీ, అన్నమయ్య డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల భగవద్గీత డివైన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొని భగవద్గీత శ్లోకాలను సామూహికంగా ఆలపించారు. ఈ నేపథ్యంలో ఆదివారం వర్సిటీ ఆవరణలో డివైన్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రతినిధులు, ఎన్ఎస్ఎఫయాలో సంబంధిత విద్యా సంస్థల అధినేతలకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అపస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ విశ్వనాథ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి, అన్నమయ్య డాన్స్ అకాడమీ అధినేత శ్రీరామ్, డివైన్ బుక్ ఆఫ్ రికార్డ్ ను అందజేశారు. వారు మాట్లాడుతూ పిల్లలలో చిన్నతనం నుంచి ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. సంస్కృతి మనిషిని మనిషిగా నిలబెడుతుందన్నారు. ఇంటిలిజెన్స్, జ్ఞానం, మోక్షం, యోగం వంటి మూల్యాలను విద్యార్థుల్లో పెంపొందించాలంటే భగవద్గీతను పాఠశాలల్లో ఒక సబ్జెక్టుగా బోధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముంబై ప్రతినిధులు దర్శన్, బన్సల్ కాలేజీ ప్రిన్సిపాల్ కాకాని శ్రీనివాసరావు, మధు, శివారెడ్డి, కవిత, శోభా పాల్గొన్నారు.



# ప్రమాద బీమా చెక్కు అందజేత

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు పంచాయతీ కి చెందిన పెనుగొండ లోకేష్ ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. జనసేన పార్టీలో మృతునికి క్రియాశీలక సభ్యత్వం ఉన్నందున ఆదివారం విజయవాడలో ప్రమాద భీమా చెక్కు రూ.5 లక్షల రూపాయలను మృతుని భార్య యామినికి ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు నాగబాబు చేతుల మీదుగా అందజేశారు. కార్య క్రమంలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్, క్రియా వాలంటీర్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సంజీవి హరి, మండల నాయకులు రఘు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ రఫీకి ఘనంగా సన్మానం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పి ఆర్ గెస్ట్ హౌస్ లో శ్రీకాళహస్తి ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గా మహమ్మద్ షఫీకి ఇచ్చినందుకు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మైనారిటీ సోదరులు మాట్లాడుతూ ముస్లింలకు బొజ్జల కుటుంబం ఎప్పుడు అండగ ఉంటుంది అని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ముస్లింలకు ప్రత్యేక స్థానం కల్పించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషాన్ని మైనారిటీలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ. టౌన్ బ్యాంక్ చైర్మన్,ఖాదర్ భాష,ఖలీల్ భాషా,జహీర్ అహ్మద్,మీర్జా, మస్తాన్ , ఐ టీడీపీ ఖాదర్, షఫీ, మహమ్మద్ రఫీ, అల్లబక్షు, సాజిద్, ఫుజైల్, సోహైల్, అఫ్రిది, ఫక్రుద్దీన్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ దొరబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.



# 50 మందికి ఉచిత వైద్య పరీక్షలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య ఆధ్వర్యంలో డాక్టర్ నీలిమ ప్రియదర్శిని పర్యవేక్షణలో మొలకలపూడిలో ఉన్న మానసిక వికలాంగులు అయిన మెహర అనాథ ఆశ్రమం లో 50 మంది వరకు వైద్య పరీక్షలూ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది..రోటరీ కోస్టల్ జోన్ అసిస్టెంట్ గవర్నర్ వాసు గౌడ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య మాట్లాడుతూ మహర ఆశ్రమంలో ఉన్నవారందరూ మానసిక వికలాంగులు వారికి ఆరోగ్యం పై ఎటువంటి అవగాహన గాని ఉండదని అట్టి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఎంతో ఆనందదాయకమని దీనికి పూర్తిగా సహకరించిన డాక్టర్ నీలిమా ప్రియదర్శిని కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ నాగురయ్య, సెక్రటరీ బట్టా సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్,రామమోహన్, హరిబాబు, శంకర్ లాల్, కె.వి.ప్రసాద్, పాల్గొన్నారు.



# ఘనంగా సత్య సాయి బాబా జయంతి వేడుకలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మండలంలోని స్థానిక రెవిన్యూ, ఎంపిడిఓ కార్యాలయం నందు సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షిరిడీ సాయిబాబాయే మరల సత్య సాయిబాబాగా అవతరించారని పలువురు విశ్వసిస్తారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సి. హెచ్ హరి కృష్ణా,ఎంపిడిఓ ప్రమీల రాణి,డిప్యూటీ తహసీల్దార్ యువరాజు,పంచాయతీ కార్యదర్శి ప్రణయ్ రాయ్,గ్రామ రెవిన్యూ అధికారులు వంశీ, మోబినా తదితరులు పాల్గొన్నారు.







# పుట్టపర్తి సాయిబాబా శతజయంతి సంబరాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** పుట్టపర్తి సత్యసాయి బాబా 100వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాల్లో నివాళులు అర్పించారు. చిల్లకూరు తహసీల్దార్ కార్యాలయం నందు ఘనంగా జరపడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సాయిబాబా ఆశయాలు ఆచరణీయమని పేర్కొన్నారు. పై కార్యక్రమం లో చిల్లకూరు తహసీల్దార్ శ్రీనివాసులు ఆర్ఐ పూర్ణ, విఆర్ఓలు, సర్వేయర్లు కార్యాలయ సిబ్బంది, జిల్లా తెలుగు రైతు నాయకులు పట్టాభిరెడ్డి, చిల్లకూరు పిఏసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ రామచంద్రారెడ్డి, బెల్లంకొండ రాజేంద్ర , కొట్టు సురేష్, అలిమిలి జగదీశ్, శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని మహిళ మృతి

**వి.కోట మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి వి.కోట పట్టణ కాజీపేట పలమనేరు, కుప్పం రోడ్డులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వి.కోట మండలం గాండ్లపల్లి చెందిన వరలక్ష్మి ద్విచక్ర వాహనంలో తన సొంత పనులు చూసుకొని పలమనేరు వైపు రోడ్డు నుండి కుప్పం వైపు వెళుతుండగా ఖాజీపేట సమీపంలో వస్తున్న ద్విచక్ర వాహనం ఆమెను టిప్పర్ ఢీకొని తీవ్ర గాయాల పాలైంది.బాధితురాలిని వి.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే లోపే మృతి చెందినట్లు వైద్యులు తెలియజేశారు.



## పుట్టపర్తి సత్య సాయి బాబా శత జయంతి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపల్ పురపాలక సంఘం నందు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆధ్వర్యం లో శ్రీ పుట్టపర్తి సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమి షనర్ రమణారెడ్డి మాట్లాడుతూ సత్య సాయి బాబా మానవాళికి చేసిన సేవలను కొనియాడారు. వారి సేవలు సుమారు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాలలో విస్తరించి ఉందని తెలిపారు. సుమారు 350 కోట్లు వ్యయముతో నీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శ్రీ సత్య సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నిర్మించి పేదలకు ఉచిత సేవలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, కౌన్సిలర్లు కిరణ్ కుమార్, బిఆర్సి కుమార్, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యులు నాగరాజు, పట్టణ మైనారిటీ పార్లమెంటరీ సెల్ అధ్యక్షులుఖాజా, నాగమణి చాలా ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీపురం సీతారామయ్య, పి పి ఎస్ సభ్యులు నారాయణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి బాబా జయంతి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని శ్రీ సత్యసాయిబాబాకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం టెస్ట్ సభ్యులు శేష వస్త్రం సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిద్దెల దామోదరం, డాక్టర్ మేలచూరు చంద్రశేఖర్, పాండురంగయ్య, దామోదర్ నాయుడు, దామోదరం, బొంప్పు మధు, చెంగయ్య,, పట్టణ ప్రముఖులు శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, మొగరాల గణేష్, కొల్లూరు హరినాథ్ నాయుడు, ఆవుల శ్రీనివాసులు, బాల తదితరులు పాల్గొన్నారు.

## శాంతి, ప్రేమ, స్వచ్ఛమైన సేవకు ప్రతిరూపం బాబా



**ఓజిలి, మేజర్‌న్యూస్:** పుట్టపర్తి భగవాన్ సత్యసాయి బాబా శాంతి, ప్రేమ, స్వచ్ఛమైన సేవకు ప్రతిరూపమని, కులం, మతం, ప్రాంతం, నుంచి దేశాలకు అతీతంగా ఆయన మానవత్వాన్ని చాటిచెప్పారని తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పేర్కొన్నా రు. పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా ఓజిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో నారాయణరెడ్డి ,తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్.ఖలీల్ భాషా, అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూల మాల మాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్.ఖలీల్ భాషా, టైపిస్ట్ .రవిబాబు, వీఆర్ఓ వెంకటేశ్వర్ల రాజు, వీఆర్ఓ మస్తానయ్య, వీఆర్ఓ తిరుపాలయ్య, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ .శ్రీనివాసులు,అనూష, వీఆర్ఏ శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ కార్యక్రమం విజయవంతం చేయండి



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సహకారంతో సోమవారం అన్న దాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా ఏర్పేడు మండ లంలో ఆర్.బి.కె లలో సచివాలయం సిబ్బంది, బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ లు , తెలుగు యువత, మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్స్, మండల తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ నాయకులు, కార్యకర్తలు అన్నదాత -సుఖీభవ డబ్బులు పడిన రైతులకు కరపత్రాలు పంచి ఫోటోస్ పై టీడీపీ యాప్ లో అప్లోడ్ చేయాలని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పి నాగరాజు నాయుడు కోరారు. ఈ సందర్భంగా అందరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వైభవంగా సత్యసాయి బాబా శత జయంతోత్సవం



**వి.కోట, మేజర్‌న్యూస్:** వి కోటలోని శ్రీ సత్యసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 2005 - 6 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, సాయి భక్తుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి ఆర్ముగం విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి బోధనలు ప్రపంచానికి వారు చూపిన మార్గం సేవ, శాంతి, ప్రేమ అన్నారు. వారి సేవ గుణం ప్రతి మనిషిలో మానవతా విలువలను పెంపొందింపజేసే మహోన్నత శక్తి అన్నారు. సాయిబాబా చెప్పిన మానవసేవే మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ జీవితాంతం అనుసరిస్తే సమాజం మరింత మార్గదర్శకంగా ముందుకు సాగుతుందని సత్య సాయిబాబా కమిటీ నిర్వాహకులు చంద్రశేఖర్ తెలిపారు. సాయిబాబా జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంచిపెట్టారు. అనంతరం ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## స్వామి వారితో ఆటలు వద్దు : సెలబ్రిటీలకు చీర్ల కిరణ్ హెచ్చరిక



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీవారితో ఎవరికి ఆటలొద్దని టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ అన్నారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనం కోసం వస్తున్నటువంటి సెలబ్రిటీలు కొంతమంది అల్లరి చిల్లర చేష్టలు చేస్తూ స్వామి వారి ప్రసాదం పైనె కాస్త బిక్షగాలం అని,ప్రసాదం అడుక్కుంటున్నామని అవహేళనగా మాట్లాడ్డం చాలా బాధాకరమన్నారు. తాజాగా రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రానికి చెందిన సెలబ్రిటీ శివజ్యోతి తన కుటుంబంతో పాటు తిరుమల శ్రీవారి దర్శనానికి రావడం జరిగింది. దర్శనానికి వెళ్లే క్రమంలో క్యూ లైన్ వద్ద స్వామివారి ప్రసాదాన్ని తీసుకుని ఆమె స్వామి వారి ప్రసాదాన్ని కించపరిచేలా ధనిక బిక్షగాలమని చెప్పడం స్వామివారిని అవమానించినట్లేనన్నారు. అంతటితో ఆగకుండా ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు.నిన్నటి రోజున ఆమె క్షమాపణ చెబుతూ సోషల్ మీడియాలో వీడియోను పోస్ట్ చేసింది. ఆమె ఆ శ్రీవారి ఆశీస్సులతోనే కదా అంచెలంచెలుగా ఎదిగి ఈరోజు ఈ స్థాయిలో ఉందన్నారు. వెంగమాంబ నిత్య అన్నదాన సత్రానికి వెళ్లి అక్కడి భోజనాన్ని కూడా స్వామివారి ప్రసాదంగానే భావించి తృప్తిగా భోజ్ చేయడం జరుగుతోందన్నారు. అలాంటి ప్రసాదం పైన అవాకులు చవాకులు పేలడం సెలబ్రిటీలకు తగదన్నారు.ఇటువంటి పరిణామాలు భవిష్యత్తులో చోటు చేసుకుంటే టిటిడి ఉద్యోగులు కాని,టీటీడీ ఉద్యోగ సంఘ నాయకులు గాని చూస్తూ ఊరుకోమని,వారు ఎంతటి వారైనా ఇటువంటి వాటికి గట్టిగా సమాధానం చెపుతామని హెచ్చరించారు.టిటిడి మేనేజ్మెంట్ వారు దయచేసి ఇటువంటి అల్లరి చిల్లర చేష్టలు చేస్తూ భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నటువంటి సెలబ్రిటీలను శాశ్వతంగా స్వామివారి దర్శనం లేకుండా వారి ఆధార్ కార్డులను బ్లాక్ చేయాలని టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## ఘనంగా 77వ ఎన్‌సిసి దినోత్సవం

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా లలో 77వ ఎన్.సి.సి దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పి చిన్న కేశవులు, విశిష్ట అతిథిగా కడియాల శ్రీనివాసరావు పాల్గొని క్రమశిక్షణకు మారు పేరు ఎన్.సి.సి అని చెప్పారు. ఎన్సిసి ఏఎన్ఓ లెఫ్టినెంట్ ఆర్ ఉదయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజమోహన్ రెడ్డి మాట్లా డుతూ దేశభక్తి, నాయకత్వ లక్షణాల్ని పెంపొందించుకోవడానికి ఎన్‌సిసి క్యాడెట్లు నిరంతరం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ హరీష్ బాబు, జెసివో మణికంఠం ఎన్సిసి పిఐ స్టాఫ్ బావాజీ, అజయ్ శర్మ, జిసిఐ యశస్విని, బాపూజీ నాయక్, మరియాదాస్, రవికుమార్, ఎన్సిసి క్యాడేట్స్ పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టె సాయిని కలిసిన స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం బోర్డు చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ని స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యు లు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు. స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ యాదవ్ మాట్లాడుతు ఏర్పేడు మం డలం కందాదు పంచాయతీలో వర్ష కాలం లో స్వేచ్ఛ ఫౌండేషన్ వద్దకు వచ్చిన సమస్యలను అర్జీ రూపంలో కొట్టె సాయి ప్రసాద్ కి అందజేశారు. సాయి సామాన్య జనసేన కార్యకర్త నుండి శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్‌గా ఎన్నికయినా సాయికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొట్టె సాయి మాట్లాడుతూ స్వేచ్ఛ ఫౌండేషన్ వంశీ చేస్తున్న సేవలు అమోగంఅని ఒక పక్కన చిన్న పాటి ఉద్యోగం చేస్తూ సమాజ సేవా చేస్తున్న స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు వాళ్ళు తీసుకొచ్చిన సమస్యలను తొందర్లోనే పరిష్కారం చూబుతానని తెలిపారు స్వేచ్ఛ ఫౌండేషన్ వంశీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ యాదవ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంగాధరనెల్లూరు పంచాయతీ టీడీపీ అధ్యక్షులుగా కృష్ణన్



**గంగాధరనెల్లూరు, మేజర్‌న్యూస్:** గంగా ధర నెల్లూరు పంచాయతీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్. కృష్ణన్‌ను మండల సమన్వయకర్త జె.వి.శివప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం సన్మాన కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే థామస్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. అయన అడుగుజాడలో నడుస్తూ పంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తానని చెప్పారు. ఈ కార్యక్రమములో గ్రామ పెద్ద రామచంద్రయ్య, సీనియర్ నాయకులు అబురు, షణ్ముగం, మూర్తి, రాజేష్, ఆనంద్ బాబు, గుణశేఖర్, మహేంద్ర, ధనశేఖర్, ఉదయ్ కుమార్ తధితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకా ళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన రంగినేని చెంచయ్య నాయుడుని వారి స్వగృహంలో శ్రీకాళహస్తి పట్టణం టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ బాషా, వైస్ చైర్మన్ గోవర్ధన్, డైరెక్టర్లు కొట్టె అనీల్ కుమార్, రాంబాబు, మురళీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అన్ని విధాల తోడ్పాటు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి ఏపీఎన్జీజీఓ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఏపీఎన్జీజీవో సంఘంలో తప్పని సరిగా సభ్యులుగా చేరాలని ఆ సం ఘం పలమనేరు తాలూకా అధ్యక్షు డు ఆనందబాబు పిలుపునిచ్చారు. సంఘంలో సభ్యత్వం ప్రతి ఉద్యో గికి అదనపు గౌరవాన్ని, భద్రతను ఇస్తుందని ఆయన తెలిపారు. పలమనేరులోని ఎన్జీవో హోమ్ నందు వివిధ శాఖల ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలమనేరు తాలూకా పరిధిలోని పలమనేరు మున్సిపాలిటీ, రూరల్, గంగవరం, బైరెడ్డిపల్లి, వీ.కోట మండలాల పరిధిలో పనిచేస్తున్న గెజిటెడ్ ఉద్యో గులు, నాన్-గెజిటెడ్ ఉద్యోగులు, అలాగే గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు ఏపీఎన్జీజీవో సంఘంలో సభ్యులుగా చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి జయమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, గ్రామ/వార్డు సచివాలయం ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి, జిల్లా అధ్యక్షుడు రమణ, లక్ష్మీపతి, మోహన్, రాంప్రసాద్, శ్రీనివాసులు, బిందు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి బాబా జయంతి



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ నిర్ణయించడంతో ఏర్పేడు మండలం బండారుపల్లి సచివాలయం వద్ద సత్య సాయి బాబా చిత్రపటానికి పూజా కార్యక్రమాలు చేశారు. సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ భగవాన్ శ్రీ శ్రీ సాయిబాబా విశ్వశాంతి సౌభాగ్యం సకల జనుల సంతోషం కోసం పరితపించే మహానుభావుడు సత్య సాయి బాబా అని అన్నారు. తన ట్రస్టు ద్వారా లక్షలాది మంది ప్రజలకు మెరుగైన సేవలను అందించిన గొప్ప మానవతావాది సేవా భావం కలిగినటువంటి మహోన్నతమైన వ్యక్తి సత్యసాయిబాబా అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్, బూత్ కమిటీ కన్వీనర్ శంకర్ రెడ్డి, పార్టీ నాయకులు రమణ, ధనుంజయులు, శివ, హరి, దొరబాబు, వీఆర్వో మణి పంచాయితీ కార్యదర్శి బాబు తదితరులు పాల్గొన్నారు.





## చంద్రప్రభ వాహనంపై వెన్న ముద్ద కృష్ణుడి అలంకారంలో సిరులతల్లి





**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన ఆదివారం రాత్రి అమ్మవారు వెన్న ముద్ద కృష్ణుడి అలంకారంలో చంద్రప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హార తులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. పద హారు కళలతో ప్రకాశించే చంద్రప్రభ వాహనంపై ఊరేగుతున్న లక్ష్మీ శ్రీనివాసులపై దేవతలు పుష్పవృష్టి కురిపిస్తారని శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు వర్ణించారు. అటువంటి చంద్రప్రభ వాహనంపై విహరించే తనను సేవించే భక్తులపై ఆ చల్లని తల్లి కరుణా కటాక్షాలు పుష్పవృష్టి లాగా వర్షిస్తాయి. వాహన సేవలో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ దంపతులు, టిటిడి బోర్డు సభ్యులు ఎం. శాంతా రామ్, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సూర్యప్రభ వాహన సేవలో ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సూర్యప్రభ వాహన సేవలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 15 కళాబృందాలు 250 మంది కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. పాండిచ్చేరి కరైకల్ కు చెందిన 20 మంది కళాకారులు నెమలి డాన్స్, చెన్నై కళా నాట్యాలయానికి చెందిన 28 మంది కళాకారుల కేరళ ఫోక్ డాన్స్, విశాఖపట్నంకు చెందిన నారాయణ మూర్తి బృందంలోని 24 మంది కళాకారుల అరకు బింస సాంప్రదాయ గిరిజన నృత్యం, తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ కు చెందిన సతీష్ బృందం 22 మంది కళాకారుల పేరుని నాట్యం భక్తులను ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన సాయినాథ్ బృందంలోని 24 మంది కళాకారుల డప్పు డాన్స్, రమ్య బృందం మోహిని అట్టం, సత్యనారాయణమూర్తి బృందం సమల్పూరి ఫోక్ డాన్స్, కేరళకు చెందిన సిద్దు పృధ్విరాజ్ బృందం మహిషాసుర మర్దిని, తమిళనాడుకు చెందిన వనజ ఉదయ్ బృందం దినకరా పరివారం భక్తులలో మరింత ఆధ్యాత్మిక ఆనందాన్ని పెంపొందించింది. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ మూర్తుల వేషధారణలు, భరతనాట్యం, కూచిపూడి, కోలాటాలు ప్రదర్శించి భక్తులను ఆహ్లాదపరిచారు.





## శ్రీ పద్మావతీ అమ్మవారి వాహనసేవలో తరిస్తున్న శ్రీవైష్ణవులు



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల వాహన సేవల్లో శ్రీ రంగం శ్రీవైష్ణవులు తరిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం, రాత్రి వేళల్లో అమ్మవారు పలు వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సేవల్లో అమ్మవారి వాహనాలను మోస్తున్నది తమిళనాడులోని శ్రీరంగానికి చెందిన శ్రీవైష్ణవ సంప్రదాయపరులు. శ్రీరంగంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు శ్రీవైష్ణవ సంప్రదాయపరులు గత 35 ఏళ్లుగా విశేష సేవలు అందిస్తున్నారు. శ్రీ అమ్మవారి వాహనం మోతాదుకు మించి బరువు ఉన్నా కేవలం భక్తి భావంతో ఎంతటి బరువున్నా అమ్మవారి సేవలో తరిస్తున్నారు. ఒక్కో వాహనానికి మఱ్ఱి ఊడలతో తయారు చేసిన 28 అడుగుల పొడువైన 4 తండ్లును, కొయ్యతో తయారు చేసిన రెండు అడ్డ పట్టీలు, గొడుగు పలకలు, ఇద్దరు అర్చకులు, గొడుగులు పెట్టేందుకు మరో ఇద్దరు ఉంటారు, వీటి అన్నింటినీ కలిపితే ఒక్కో వాహనం దాదాపు రెండున్నర టన్నుకు పైగా బరువు ఉంటుంది. ఉదయం, రాత్రి వాహనసేల్లో ఒక్కో వాహన సేవలో దాదాపు మూడు గంటలు పాటు బరువును మోస్తూ వాహన బ్యారర్లు తమ భక్తి భావాన్ని చూపుతున్నారు. అంతేకాక మూడు గంటల పాటు నడుచుకుంటూ భుజం మీద మోస్తూ నాలుగు మాడా వీధుల్లో తిరగడం అంటే సాధారణ విషయం కాదు, వాహన బ్యారర్ల తమ భుజాలు మీద మోయడం మూలంగా భుజంపై ఉబ్బి కాయ కాసినట్లు, పుండు లాగా ఉన్నా భక్తి భావం ముందు ఆ గాయ బాధలు కనిపించలేదు. అయినా ఏ మాత్రం సంకోచించకుండా అమ్మవారి సేవలో తరిస్తున్నారు. ఒకరా ఇద్దరా కాదు ఏకంగా 50 మందికి పైగా వైష్ణవ భక్తులు అమ్మవారి వాహనసేవ కైంకర్యంలో పాలు పంచుకుంటున్నారు. వీరంతా చెన్నై, కోయంబత్తూరు, బెంగళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఐటి రంగంలోను, రైల్వే ఉద్యోగులు, బ్యాంక్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పని చేస్తున్నారు. వీరితోపాటు విద్యార్థులు కూడా ఉన్నారు. శ్రీరంగంలోని



శ్రీరంగనాథస్వామివారి ఆలయంలోనూ వీరు ఇలాంటి సేవలు అందిస్తున్నారు. వీరు వాహనం మోసేటప్పుడు, వారి నడకలో నాలుగు రకాలైన విధానాలు పాటిస్తారు. అందరూ సమిష్టిగా వాహనాన్ని ఒక్కసారిగా భుజాల మీదకు ఎత్తడం, ఒకేసారి నిర్దేశిత ప్రాంతంలో దింపడం చూస్తే వారిలో ఉన్న ఐక్యతా భావాన్ని గమనించవచ్చు. తద్వారా వాహనంపై ఉన్న అమ్మవారు, వాహన సేవ వీక్షిస్తున్న భక్తులు తన్మయత్వం చెందుతారు. తిరుచానూరు బ్రహ్మోత్సవాలు వచ్చాయంటే వీరంతా తమ తమ ఉద్యోగాలకు సెలవులు పెట్టి వచ్చేస్తారు. వీరికి టిటిడి ఉచితంగా బస, భోజనం కల్పించి, వస్త్ర బహుమానం, ప్రయాణ ఖర్చులు చెల్లిస్తోంది. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు దేవేరి అయిన శ్రీపద్మావతి అమ్మవారిని తమ భుజస్కంధాలపై మోయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని వాహన సేవకులు చెప్పడం విశేషం. అందరికీ ఈ అవకాశం రాదని, అమ్మవారి కృపతో తమ జీవితాలు సుఖసంతోషాలతో ఉన్నాయని అంటున్నారు. తమ ప్రాంత వాసులు గత 35 సంవత్సరాల పాటు శ్రీ పద్మావతీ అమ్మవారి వాహన సేవలో పాల్గొనడం ఆనందంగా ఉందని శ్రీరంగం శ్రీవైష్ణవులు చెబుతున్నారు.

## నవంబరు 25న పంచమితీర్థం (చక్రస్నానం)

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైనది పంచమితీర్థం. శ్రీపద్మావతి అమ్మవారు పద్మపుష్కరిణిలో ఆవిర్భవించిన తిథిని పంచమితీర్థంగా వ్యవహరిస్తారు. ఈసారి బ్రహ్మోత్సవాల చివరి రోజైన నవంబరు 25వ తేదీన కుంభ లగ్నంలో మ. 12.10 గం. నుండి 12.20 గం.ల వరకు పంచమితీర్థ మహోత్సవం (చక్రస్నానం) వైభవంగా జరుగనుంది.



**పంచమితీర్థం ఉత్సవం క్రమం**

చూర్ణాభిషేకం: పంచమితీర్థం రోజున ఉదయం ధ్వజారోహణ మండపంలో చూర్ణాభిషేకం నిర్వహిస్తారు. ఈ రోజు అమ్మవారి పుట్టినరోజు కావడంతో అభ్యంగన స్నానం చేయిస్తారు. అమ్మవారి ఉత్సవమూర్తికి నువ్వుల నూనె, చూర్ణపొడి కలిపి ఈ క్రతువు నిర్వహిస్తారు. అమ్మవారిని ఆవాహన చేసి శ్రీ మంత్రం శ్రీ సూక్తం పఠిస్తారు. అభ్యంగన స్నానం అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని పంచమితీర్థ మండపానికి వేంచేపు చేస్తారు.

**పంచమితీర్థ మండపంలో**

పంచమితీర్థ మండపంలో వేదికపై శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవమూర్తిని, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌ను ఆశీనులను చేస్తారు. 9 కలశాల్లో ఆవాహన చేసి అనుజ్ఞ స్వీకరిస్తారు. విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ఉపచారాలు సమర్పిస్తారు. ఈ సమయంలోనే తిరుమల శ్రీవారి ఆలయం నుంచి వచ్చిన సారె, పసుపు కుంకుమ, చందనం, స్వామివారికి అలంకరించిన వస్త్రాలు, దివ్యమాలలు,



దివ్య ఆభరణాలు, లడ్డూ, వడ, అప్పం తదితర ప్రసాదాలను అమ్మవారికి సమర్పిస్తారు. తిరుమల శ్రీవారి ఆలయం నుంచి వచ్చిన సారె ముందుగా తిరుపతిలోని శ్రీకోదండ రామాలయం, శ్రీగోవిందరాజస్వామివారి ఆలయాల మర్యాదలు స్వీకరించి తిరుచానూరులోని పసుపు మండపం వద్దకు చేరుకుంటుంది. అక్కడ తిరుచానూరు అమ్మవారి ఆలయ అధికారులు స్వాగతం పలికి మేళతాళాల మధ్య ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు తీసుకెళతారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232




## ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి

**గూడూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా 50సంవత్సరాలకే పింఛన్లు మంజూరు చేయాలని మైనారిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం గూడూరు దర్గా వీధి లోని వైసీపీ మైనారిటీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ మరియు ముస్లిం మైనారిటీ నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇచ్చిన హామీపై నోరు మెదపడం లేదని విమర్శించారు. అదేవిధంగా ఈ ఏడాది ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ రంజాన్ మాసంలో రావడం వల్ల మైనార్టీ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పరీక్షలు షెడ్యూల్ మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్, సయ్యద్ సలీం, మస్తాన్, యస్దాని, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఫల సరుకుల పంపిణీ

**గూడూరు, మేజర్ న్యూస్ :** గూడూరు పట్టణంలో డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ నందు ఆదివారం సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలసరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 45 మంది వృద్ధులకు సరుకులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాలకి దాతలుగా డాక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ రోహిణి, గున్నంరెడ్డి. మధుసూదన్ రెడ్డి వ్యవహరించారు. దాతలకు రెడ్డి సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సనత్ కుమార్ రెడ్డి, దశరథ రామిరెడ్డి, మండి శ్రీనివాసరెడ్డి, యరమాక కృష్ణారెడ్డి, లక్కు కృష్ణా రెడ్డి, కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.




## జోరుగా కోటి సంతకాల సేకరణ

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలలో కోటి సంతకాల సేకరణ జోరుగా సాగుతోంది. విద్యా వైద్యాన్ని ప్రైవేట్ సంస్థలకు ధారదత్తం చేసి నిరుపేదల బడుగు బలహీన వర్గాలకు, డాక్టర్ చదువులను దూరం చేసిన చంద్రబాబు ప్రభుత్వం పై వైఎస్ఆర్సిపి అధినేత పిలుపు మేరకు చంద్రగిరి నియోజకవర్గ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు. శుక్రవారం మండల మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పుల్లమ్మ నాయుడు కండ్రిగ పంచాయతీ గుట్ట మీద ఇండ్లు బీసీ కాలనీలో పంచాయతీ అధ్యక్షులు కేశవరెడ్డి కార్యకర్తలతో కలసి సంతకాల సేకరణ ముమ్మరం చేశారు. కార్యక్రమంలో చిరంజీవి నాయుడు, ఇరగం రెడ్డి, చంద్రబాబు, హరిబాబు, శంకర్ రెడ్డి, మునిరత్నం, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభానికే పరిమితమైన సచివాలయం

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల గ్రామ పంచాయతీ లో గ్రామ సచివాలయం ప్రారంభానికే పరిమితం అయింది. 5 సంవత్సరాల క్రితం అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రొంపిచెర్ల -3 గ్రామ సచివాలయానికి ప్రభుత్వం నుంచి రూ.40 లక్షల నిధులను మంజూరు చేయించారు. దీంతో అధికారులు టెండర్లు నిర్వహించి పనులు పూర్తి చేశారు. అప్పట్లోనే మంత్రి చేతుల మీదుగానే సచివాలయాన్ని ప్రారంభించారు. అయితే ఐదేళ్లు అవుతున్న ఇంత వరకు ప్రజలకు సేవలు మాత్రం అందడం లేదు. దీంతో బోడిపాటివారి పల్లె, రొంపిచెర్ల గ్రామపంచాయతీ లలో కొంత భాగం గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తగు చర్యలు తీసుకొని గ్రామ సచివాలయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.



## అంధత్వ నివారణే మా లక్ష్యం

**- జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** అంధత్వ నివారణే జైన్ సంఘం ప్రధాన లక్ష్యమని మందికి కంటి చిత్తూరు ప్రజలకు తమవంతు సేవ చేయాలనే సద్దుదేశంతో జైన్ సంఘం జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ తెలిపారు. ఆదివారం నగరం లోని స్థానిక రాముల గుడి వీధి నందు గల జైన్ సంఘం భవనం లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తిరుపతికి చెందిన ప్రతిష్టాకమైన ఎస్.వి.అరవినిద్ ఐ హాస్పిటల్ డాక్టర్ల బృందం ద్వారా పరీక్షలు 117 మందికి పరీక్షలు నిర్వహించి నిర్వహించి 48 మందిని ఆపరేషన్కి ఎంపిక చేశారు. కార్యక్రమం నిర్వాహకులు జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ మాట్లాడుతూ అంధత్వ నివారణే జైన్ సంఘం లక్ష్యమని, అంధత్వ నిర్మూలను దిశగా ఇది మా చిన్నప్రయత్నమే అయినా దీన్ని ప్రజలు స్వాగతించడం మా పూర్వజన్మ సుకృతమని, నేత్ర చికిత్సకు వచ్చిన




వారిలో ఆపరేషన్కు ఎంపికైన వారిని ఆదివారం తిరపతికి తరలించామని, చికిత్సకు అయ్యే ఖర్చులు, రానుపోను బస్సు సౌకర్యం, భోజన వసతి, ఉండటానికి స్థలం అన్ని ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. జైన్ సంఘం అధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ చంద్ జైన్, సాగర్ జైన్, ప్రవీణ్ జైన్, లలిత్ జైన్, కమలేష్ జైన్, ఎవంత్ జైన్, జ్యోతి, విషాల్ జైన్, ఆనంద్ జైన్, రాకేష్ చౌదరి, జతిన్ జైన్, అమిత్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు అండగా నిలిచిన జనసేన

**- కుటుంబానికి రూ.5 లక్షలు చెక్కు అందజేత..**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలం, రాయలచెరువు పంచాయతీకి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు పెనుగొండ లోకేష్ ప్రమాదవశాత్తు మృతిచెందిన విషయం తెలిసిందే. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన లోకేష్ కుటుంబానికి అండగా నిలుస్తూ, ఆయన సతీమణి యామినికి రూ. 5 లక్షల చెక్కును ఆదివారం తాడేపల్లిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు నాగబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భములో మీడియాతో దేవర మనోహర్ మాట్లాడుతూ జనసేన పార్టీలో ప్రతి కార్యకర్త ఓ కుటుంబ సభ్యుడేనని పేర్కొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన లోకేష్ సేవలు మరువలేనివి. కష్టసమయంలో కార్యకర్తల కుటుంబాల పక్కనే నిలబడటం పార్టీ ధర్మం, సంస్కారం.. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారి దిశానిర్దేశంతో కార్యకర్తల భద్రత, గౌరవం కోసం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. లోకేష్ కుటుంబానికి జనసేన ఎల్లప్పుడూ



అండగానే నిలుస్తుంది అని స్పష్టం చేశారు. క్రియాశీలక వాలంటీర్ హరి కృషి ప్రశంసనీయం.. దేవర మనోహర్ చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన కార్యకర్తకు మొదటిసారిగా ప్రమాద భీమా చెక్కు జారీ కావడం విశేషం. లోకేష్ కుటుంబ సభ్యుల కోసం క్రియాశీలక వాలంటీర్ హరి చేసిన కృషి, నిబద్ధత, నిరంతర ప్రయత్నాలే కారణమని అని చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి దేవర మనోహర్ పేర్కొన్నాయి. లోకేష్ కుటుంబం పట్ల పార్టీ వ్యక్తం చేసిన ఈ అండ ప్రభుత్వ సేవాస్ఫూర్తికి, పార్టీ శ్రేయోభిలాషుల పట్ల చూపే ఆదరణకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని దేవర మనోహర్ వెల్లడించారు.

## సమాజ ప్రేమ తత్వమే సాయి బోధన – మాజీ ఎస్ సి వి నాయుడు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** సమాజ ప్రేమతత్వమే సత్యసాయిబాబా బోధన అని మనకు ఉన్నంతలో పదిమందికి ఉపయోగపడుతూ ఆధ్యాత్మిక చింతనతో జీవించడమే అత్యున్నత మానవ జన్మకు సార్ధకమని మోక్ష కైవల్యానికి మార్గమని మాజీ ఎమ్మెల్యే ఎస్సి వి నాయుడు తెలిపారు.స్థానిక శ్రీ సత్య సాయి బాబా మందిరంలో సత్యసాయిబాబా శత వార్షికోత్సవం పూజాది కార్యక్రమాలు అత్యంత వేడుకగా నిర్వహించారు. సత్య సాయి బాబా మందిరాన్ని ప్రత్యేక పుష్పాలు అరటి మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సత్యసాయి చిత్రపటానికి ప్రత్యేక పుష్పాలంకరణలు





చేసి, శివపార్వతుల విగ్రహాలకు విశిష్ట అలంకారాలు చేశారు. ప్రత్యేక పుష్పాలతో సత్యసాయి జయంతి నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాయి సంకీర్తనాలతో విశేష భజనలు నిర్వహించారు. సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పేదలకు వస్త్రాలు పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే పేదలకు పంపిణీ చేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఎస్సి వి నాయుడు మాట్లాడుతూ సత్య సాయి బాబా మానవ రూపంలో దేవుడని అభివర్ణించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ పూజాది కార్యక్రమాల్లో డాక్టర్ చంద్రశేఖర్, సత్య సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## చిరు అంగడికి చిరు ప్రోత్సాహం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ కోట చెరువు హరిజనవాడ చెందిన కళావతి భర్త స్వర్గీయ బాబు మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈమెకు నలుగురు పిల్లలు భర్తను పోగొట్టుకున్న ఇంటి ఆడబిడ్డ దుర్గ ఒకవైపు, ఇంటి యజమానిని పోగొట్టుకున్న కళావతి మరొక వైపు జీవన భృతి లేక ఇక్కట్లు అనుభవిస్తూ ఉన్నారు.వారికీ జీవన ఉపాధి (చిరు వ్యాపారం) కొరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సాయం అందించి.ఈ కుటుంబానికి అండగా ఉంటామని పిల్లల పైచదువులు కొరకు జనసేన పార్టీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించిన ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజేష్, మండల ఉపాధ్యక్షులు విజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, జనసేన పార్టీ నాయకులు, ప్రభాకర్, శివ, ముని వేలు, పాల్గొన్నారు.





## సైన్స్ టాలంట్ సెర్చ్ లో ఎల్‌పి విద్యార్థులు

**గూడూరు, మేజర్ న్యూస్:** సైన్స్ సంబరాలు 2025 వేడుకల్లో భాగంగా ఎల్‌పి విద్యార్థులు రెండవ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పోటీని నిర్వహించింది. లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్ అత్యుత్తమ ప్రదర్శనను ప్రదర్శించి జిల్లా స్థాయిలో రెండవ స్థానాన్ని పొందింది. పాఠశాల యాజమాన్యం ఈ అద్భుతమైన విజయం పట్ల గర్వంగా ఉందని విద్యార్థులు చూపిన కృషి, శాస్త్రీయ ఉత్సాహాన్ని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ బుస్సారెడ్డి శ్రీకాంత్ రెడ్డి విజేతలను అభినందించారు. చరణ్ (10వ తరగతి)్న హర్ష (9వ తరగతి)్న వినీల్ కుమార్ (8వ తరగతి) అతను వారి అంకితభావాన్ని ప్రశంసించారు. సైన్స్ రంగంలో రాణించడాన్ని కొనసాగించాలని వారిని ప్రోత్సహించాడు.

## రైతన్న మీకోసం కార్యక్రమం విజయవంతం చేయండి

**- తెలుగుదేశం నేత రెడ్డి వారి గురవారెడ్డి**




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా తెలుగుదేశం పార్టీ నేత రెడ్డి వారి గురువారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి. రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు ఇజ్రాయిల్ టెక్నాలజీ వ్యవసాయాన్ని తీసుకువచ్చి రైతులకు లాభసాటిగా చేయడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రైతులకు వరి కోత మిషన్లు స్ప్రేర్లు అదేవిధంగా ట్రాక్టర్లును సబ్సిడీతో అందజేయడం జరిగింది. రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతుల్లో చైతన్యం తీసుకువచ్చి పంటలు సాగుని మార్చే విధంగా ప్రపంచ మార్కెట్లో ఉన్నటువంటి వాటినే సప్లై చేసే విధంగా రైతు పండించిన పంటకు మంచి ధర వచ్చి దాని ద్వారా రైతు ఆర్థికంగా బలోపేతం కావాలని లక్ష్యం తో పని చేస్తున్నటు వంటి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఉంది అనేదానికి నిదర్శనమే ఇటువంటి కార్యక్రమాలు అనే ఉద్దేశాన్ని ఈ రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతులకు అందరికీ తెలియ పరచాల్సిందిగా కోరుతున్నా మన్నారు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించి కాపాడుకోవడం జరిగింది, ఈ రైతన్న మీకోసం ఐదు సూత్రాలు ప్రభుత్వం అన్ని విధాలా మీకు అండగా ఉండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం మీకు అన్ని విధాలా సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్, ఏర్పేడు మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి మునేయ్య, నియోజకవర్గం టిఎన్టియుసి అధ్యక్షుడు రవీంద్రనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మురికినీటి కాలువలను నిర్మించండి

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** రొంపిచెర్ల గ్రామపంచాయతీ, ఇందిరమ్మ కాలనీలో మురికినీటి కాలువలను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఇందిరమ్మ కాలనీలో గత 15 సంవత్సరాల క్రితం ఇల్లు నిర్మించుకున్నారు. సీసీ రోడ్లు కూడా వేశారని తెలిపారు. అయితే పూర్తి స్థాయిలో మురికినీటి కాలువలను నిర్మించ లేదని గ్రామస్థులు వాపోతున్నారు. దీని వలన దోమలు అభివృద్ధి చెంది విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తగు చర్యలు తీసుకొని ఇందిరమ్మ కాలనీలో మురికినీటి కాలువలను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



# విలువలతో పిల్లలను తీర్చిదిద్దం బాధ్యత కావాలి

**- ఇంపాక్ట్ ట్రైనర్స్ సాగరిక, లత పిలుపు**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలకు సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు విలువలను నేర్పించి వారిని ఎ సమాజ శ్రేయసుకులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, ఆదశగా పిల్లలకు బాధ్యతగా పెంచేందుకు కృషి చేయాలని ఇంపాక్ట్ ట్రైనర్స్ జి. సాగరిక, ఆర్. లత పిలుపు నిచ్చారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొత్తవీధిలోని సంఘ కార్యాలయంలో నారీసెల్ ఇంపాక్ట్ ట్రైనర్స్ ఉచితంగా బాల సురక్ష అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో రోజు రోజుకు పిల్లల భద్రత ప్రశ్నార్థంగా మారుతోందన్నారు. పిల్లలు లైంగిక వేధింపుల దాడులు గురి కావడమేకాక చెడు వ్యసనాలకు అలవాటు పడడంతో పెడదారి పడి జీవితాలు నాశనం అవుతున్నాయని తెలిపారు. దీనికి తోడు కుటుంబంలో పెద్దలు పిల్లల పట్ల గారాబం చూపడం, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి కారణంగా పిల్లల భవిషత్ మోడుబారుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఇంట తల్లితండ్రులు పిల్లల పెంపకం పట్ల జాగృత వహిస్తూ వారిని క్రమశిక్షణతో పెంచుతూ సమాజంలో ఎదురవుతున్న దుష్ప్రవర్తలతో కలిగే అనర్థాల గురించి తెలియజేయాలన్నారు. అంతేకాక చైల్డ్ సేఫ్టీ కోసం చేర్పాటు చేసిన 1098 నెంబర్ గుర్తింపుకోవాలని, అలాగే పిల్లల పరిరక్షణకు ప్రభుత్వం కల్పించిన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. పిల్లలకు ఎక్కడ ఇబ్బంది వచ్చినా మనకెందుకులే అనే చులకన భావన వీడి 1098కు ఫోన్ చేసి వారిని పరిరక్షించేందుకు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పిల్లల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆపదలోనున్న పిల్లల రక్షణకు తీసుకోవల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ట్రైనర్లను ఆర్యవైశ్య సంఘం నేతలు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు, హేచందర్కుమార్, రామమూర్తి, వెంకటేష్ గుప్తా, సందీప్, జి.సుష్మశేఖర్, రాధిక, సి. మధుసూధనరావు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## చిత్తూరు సంతపేట రామచంద్ర ఆశ్రమం రహదారి

# ప్రజలకు నీటిమునిగిన సిమెంట్ రోడ్డుతో నిత్య జీవన యాతన

**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్:** :చిత్తూరు నగరంలోని సంతపేట నుంచి రామచంద్ర ఆశ్రమం వరకు వెళ్లే సిమెంట్ రహదారి స్థానికులకు శాపంగా మారింది. పలు నెలలుగా నీరు నిల్వ ఉండడంతో ఈ రహదారి ప్రయాణీకులకు తీరని ఇబ్బందులు కలిగిస్తోంది. ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఈ దారిలో ప్రతి ఉదయం పడే కష్టాలు అమానుషంగా మారినప్పటికీ, సమస్యపై అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రాంతంలో స్వల్పంగా చినుకు పడినా ఈ రహదారి వెంటనే చిన్న కుంటలా మారిపోతుందని నివాసులు చెబుతున్నారు.



సిమెంట్ రోడ్డు మీద నీరు నిల్వవడంతో స్కూటర్లపై,కార్లు పై వెళ్లేవారు ప్రమాదాల పాలవుతున్నారు. పలువురు ఇప్పటికే జారీ పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని, పిల్లలు నీటిలో నడుస్తూ శరీరంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులకు గురవుతున్నారని తల్లిదండ్రులు విలేకరులతో పంచుకున్నారు.“పాఠశాలకు పంపాలంటే ఇదే దారి. చిన్న వర్షం వచ్చినా నీటి మధ్యలో నడిపించాల్సి వస్తోంది. పిల్లలకు జ్వరం, జలుబు, చర్మ సమస్యలు వచ్చే పరిస్థితి” అని తల్లిదండ్రులు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డులోని నీటిమునిగిన గుంతలు వాహనదారులకు ఊహించని ప్రమాదాలను కలిగిస్తున్నాయని, పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ప్రజలు మండిపడ్డారు. సంతపేట,ఆశ్రమం రహదారి చిత్తూరు నగరంలో దైనందిన రాకపోకలకు కీలక మార్గం. రోజూ వందలాది మంది ప్రయాణీకులు, ఉద్యోగులు, విద్యార్థులు ఈ రహదారిపై ఆధారపడుతున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన కొద్ది నెలల్లోనే డ్రైనేజ్ సమస్యలు రోడ్డు బలహీనతను మరింత పెంచాయని స్థానికులు చెబుతున్నారు. కుంటలల్లా నిల్వ ఉండే నీరు రహదారి పొరలు దెబ్బతినేలా చేస్తుండటంతో సిమెంట్ చిగురుటాకుల్లా పగిలిపోతుందని వారి వాదన.“ఎన్నిసార్లు మేము విన్నవించుకున్నా పట్టించుకునే నాథుడు లేడు. పిల్లలు పాఠశాలకు వెళ్లే మార్గమే ఇలా ఉంటే మా పరిస్థితి ఏమైందో చూడండి” అంటూ మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనారోగ్య సమస్యలు పెరిగిన నేపథ్యంలో ఈ రహదారిపై ప్రయాణం ప్రజలకు నిత్య భయాందోళనగా మారింది.స్థానిక స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ సమస్యపై పలుమార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ అధికారులు మాత్రం బిమ్మిలం పెట్టుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజల ఆవేదనను చూసేందుకు, వారి సమస్యలను వినేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని వారు చెబుతున్నారు. పెరుగుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని రహదారి పునర్నిర్మాణం, నీరు నిల్వ కాకుండా డ్రైనేజ్ సరిచేయడం అత్యవసరమని కోరుతున్నారు.ప్రజలు, పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన సందర్భంలో, “ఇదొక సాధారణ రహదారి కాదు%్ఠ% ఇది మా పిల్లల ప్రాణాలకు సంబంధించిన మార్గం. అధికారులు వెంటనే స్పందించకపోతే మరింత కఠిన కార్యక్రమాలు చేపడతాం” అని హెచ్చరించారు.ఈ సమస్యపై సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి రహదారిని పునరుద్ధరించి, నీటి పారుదల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే డిమాండ్ మరింత ఉధృతమవుతోంది. ఒక్క వర్షం పడితే కూడా ప్రయాణం అసాధ్యమయ్యే పరిస్థితి ఉండటంతో ఇప్పటికైనా అధికారులు కదలాలని, ప్రజల బాధలు తీర్చాలని అన్ని వర్గాలు ఆకాంక్షిస్తున్నాయి.

## పలమనేరులో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం కలగానే మిగిలి పోతుందా...?

**పలమనేరు, మేజర్ న్యూస్:** చిత్తూరు కేంద్రమైన వాణిజ్య పనుల శాఖ కార్యాలయం పలమనేరులో ఏర్పాటు చేయకపోవడం ఇందులో ఆంతర్యం ఏమిటోనని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటు ప్రధానంగా తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి విచ్చలవిడిగా అక్రమ రవాణా సాగుతుంది. దానికి సంబంధించిన బిల్లులు ఉండవు. ప్రధానంగా గ్రానైట్, టైల్స్, ఆయిల్, కిరాణా, ప్లైవుడ్, ఫర్నిచర్స్, రెడీమేడ్స్ ఇతర వస్తువులు బెంగళూరు నుండి వివిధ వాహనాలలో జీరో బిల్స్ తో రవాణా సాగుతుంది. మూడు రాష్ట్రాలకు ప్రధాన కేంద్రంగా పలమనేరులో వాణిజ్య పనుల శాఖ కార్యాలయం ఏర్పాటుకు ఆ దేశాలు ఉన్న అధికారుల అలసత్వంతో ఇంతవరకు ఇక్కడ కార్యాలయం ఏర్పాటు చేయడం లేదు. కుప్పం నుండి, సోమల నుండి పుంగనూరు నుండి వాణిజ్య పన్నుల కార్యాలయానికి వెళ్లాలనుకుంటే దాదాపు 120 కిలోమీటర్లు ప్రయాణించవలసి ఉన్నది. ఏది ఏమైనాప్పటికీ వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు చెల్లించాలంటే ప్రధాన కార్యాలయం చిత్తూరుకు రావలసి ఉంటుందన్నారు. పలమనేరు, కుప్పం, పుంగనూరు, ఈ ప్రాంతాలలో ఉన్న వ్యాపారస్తులకు పలమనేరులో వాణిజ్య పనుల కార్యాలయం ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గతంలో పలమనేరు లో వాణిజ్య పనుల కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలో వచ్చిన సంబంధిత బిల్డింగ్ లేదా భవనం పరిశీలించడం జరిగింది. అధికారులు భవన యజమానులు మధ్య ఒప్పందాలు సరిగా లేకపోవడంతో కార్యాలయం తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వానికి చెల్లించవలసిన కట్టకుండా వ్యాపారస్తులు అమ్ముకొని మూడు పూలు ఆరు కాయలతో లాభాలు ఆర్జించుకొని వెళుతున్నారు.













# చంద్రప్రభ వాహనంపై సిరులతల్లి























